RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి : 13 సంచిక : 142 శనివారం, సెప్టెంబర్ 20 2025, పేజీలు - 8 వెల : 3/-




## మళ్లీ కాంగ్రెస్‌ను నమ్మితే నట్టేట ముంచుతారు



### అభివృద్ధి అంటే బీఆర్ఎస్ :మాజీ మంత్రి కేటీఆర్

హైదరాబాద్, ఆగస్టు19: అరచేతిలో వైకుంఠం చూపించి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చుక్కలు చూపిస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శుక్రవారం మిగతా2లో...

## ఏపీ లికర్ స్కాం కేసులో రూ.38 లక్షలు స్వాధీనం

### ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వెల్లడి




## అక్రమ మైనింగ్‌పై సుప్రీం కీలకతీర్పు



### మూడు నెలల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశం

అమరావతి, సెప్టెంబర్ 19: ఓబుళాపురంలో గాలి బ్రదర్స్ అక్రమమైనింగ్‌పై సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. మైనింగ్ సరిహద్దుల మిగతా2లో...

## చిక్కుల్లో రాహుల్‌గాంధీ

### ఎన్నికల కమిషనర్‌పై ఆరోపణలు






## ఫోన్ ట్యాపింగ్‌పై రేవంత్‌రెడ్డి సంచలన నిర్ణయం

### - సీబీఐకి అప్పగించాలని ఆలోచన

హైదరాబాద్, ఆగస్టు19: గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌పై రేవంత్‌రెడ్డి సర్కార్ మరో సంచలన నిర్ణయం తీసుకోనున్నట్లు మిగతా2లో...



## బిసిలను మోసం చేసిన కాంగ్రెస్: తీన్మార్ మల్లన్న

హైదరాబాద్, ఆగస్టు19:కాంగ్రెస్ కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయకుండా బిసిలను మోసం చేసిందని తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న విమర్శించారు. హన్మకొండలోని హరిత కాకతీయలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర బడ్జెట్ కేటాయింపులు, ఖర్చులో పక్కా మోసం కనిపిస్తున్నదని పేర్కొన్నారు. ప్రతియేటా రూ.20 వేల కోట్ల పేరు చెప్పి తొలి బడ్జెట్‌లో రూ.9,200 కోట్లు పెట్టి రూ.2,100 కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. తొలి రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు పది అంశాలతో డిక్లరేషన్ ప్రకటిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్‌ను జాతిపిత చేయాలని, కొండా లక్ష్మణ్ బాపూజీకి భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. మిగతా2లో...

# నగరంలో కురుస్తున్న వర్షాలతో అప్రమత్తం



### వచ్చే మూడు రోజులు అప్రమత్తంగా ఉండాలి అధికారులతో మంత్రి పొన్నం టెలీకాన్ఫరెన్స్

హైదరాబాద్, ఆగస్టు19: నగరంలో కురుస్తున్న భారీ వర్షాలు.. తీసుకుంటున్న చర్యలపై జిహెచ్ఎంసి, హైడ్రా, పోలీస్, ట్రాఫిక్, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్, జిల్లా రెవెన్యూ, విద్యుత్, హెల్త్ వివిధ విభాగాల అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. నగరంలో గత మూడు రోజులుగా పలు ప్రాంతాల్లో తక్కువ సమయంలో ఎక్కువ వర్షం కురుస్తుండటం వల్ల ప్రజల ఇబ్బందులు పడుతుండడంతో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. మిగతా2లో...



## తుమ్మడిహట్టిపై హరీష్ అబద్దాలు

### అంచనాలే వయకుండానే బడ్జెట్ లెక్కలా

### అతి తెలివితేటలు వద్దని ఉత్తమ్ ఎద్దేవా

హైదరాబాద్, ఆగస్టు19: తుమ్మడిహట్టి బ్యారేజ్, చేవెళ్ల-ప్రాణహిత బ్యారేజ్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని,. అయితే ఇప్పటి వరకు అంచనాలపై ఎలాంటి లెక్కలు సిద్ధం చేయలేదని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. దీనిపై అబద్దపు లెక్కలు కట్టిన హరీష్ రవు తీరుపై మంత్రి మండిపడ్డారు. మిగతా2లో...

## “మీడియా కు ఈటల విజ్ఞప్తి

మీడియా, వార్తాపత్రికలు ముఖ్యంగా యూట్యూబ్ ఛానల్ వారికి విజ్ఞప్తి.

బురద చల్లి కడుక్కోమనటం..



బట్ట కాల్చి మీద వేయడం..
మంచిది కాదు.

నేను మాటలు మార్చే, పార్టీలు మారే వ్యక్తిని కాదు.

పార్టీలు మారడం బట్టలు మార్చుకున్నంత ఈజీ కాదు..

పార్టీ మారడం జీవితంలో గొప్ప నిర్ణయంగా ఉండాలి..

గొప్ప కారణం ఉండాలి.

టిఆర్ఎస్ నుంచి కూడా బయటికి పంపిస్తే వచ్చాను తప్ప నా అంతట నేను రాలేదు. అప్పుడు నన్ను అక్కున చేర్చుకున్న పార్టీ బీజేపీ.

పార్టీ మారుతున్నానంటూ రాస్తున్న వార్తలను, చేస్తున్న ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను.

పదే పదే శీల పరీక్ష చేయడం మంచిది కాదు.

వ్యక్తిత్వ హననం చేయకండి. ఇక మీ విజ్ఞతకే వదిలేస్తున్నాను.”- ఈటల రాజేందర్, ఎంపీ.

అంగడిపేట సమన్విక గారికి జన్మదిన

శుభాకాంక్షలు



పుట్టిన తేదీ20-09-2025
తల్లిదండ్రులు
నాన్న సంగమేష్
అమ్మ తాతా
నానమ్మలు
జన్మదిన శు
భాకాంక్షలు
తెలియజేశారు

## ఏపీ లికర్ స్కాం కేసులో రూ.38 లక్షలు స్వాధీనం

**● ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వెల్లడి**

హైదరాబాద్, సెప్టెంబర్ 19: ఏపీ మద్యం కుంభకోణానికి సంబంధించిన కేసు దర్యాప్తులో భాగంగా గురువారం దేశవ్యాప్తంగా 20 ప్రదేశాల్లో నిర్వహించిన సోదాల వివరాలను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) శుక్రవారం వెల్లడించింది.ఏపీతోపాటు హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, తంజావూరు, సూరత్, రాయ్‌పూర్, ఢిల్లీ ఎన్‌సీఆర్ ప్రాంతాల్లో జరిపిన సోదాల్లో రూ.38 లక్షలతోపాటు బోగస్ ఇన్వాయిస్, రవాణా చలాన్లు, నిందితుల చాటింగ్ రికార్డులు స్వాధీనం చేసుకున్నట్టు వివరించింది. దుబాయ్‌లో తలదాచుకున్న ట్టు అనుమానిస్తున్న నిందితుల కీలక ఆధారాలు దొరికాయని తెలిపింది.

## అక్రమ మైనింగ్‌పై సుప్రీం కీలకతీర్పు

(మొదటి పేజీ తరువాయి)

ఖరారుపై జస్టిస్ సుధాంశు ధులియా నేతృత్వంలో ప్రత్యేక కమిటీని ధర్మాసనం ఏర్పాటు చేసింది. అక్రమమైనింగ్‌పై మూడు నెలల్లో నివేదిక ఇవ్వాలని ప్రత్యేక కమిటీకి సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను జనవరికి వాయిదా వేసింది సుప్రీం. గాలి బ్రదర్స్‌కు అనుకూలంగా జగన్ హయాంలో ఇచ్చిన అఫిడవిట్‌ను ఏపీ ప్రభుత్వం ఉపసంహరించుకుంది. గాలి బ్రదర్స్ మైనింగ్ చేసుకోవడానికి అనుమతించవచ్చంటూ 2022లో జగన్ ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. సరిహద్దు వివాదం ముగిసిందని, మైనింగ్ కొనసాగించడానికి గాలి బ్రదర్స్‌కు అనుమతి ఇవ్వాలని జగన్ సర్కార్ అఫిడవిట్‌లో పేర్కొంది. దాన్ని వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో అమెకస్ క్యూరీ అఫిడవిట్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో అమెకస్ క్యూరీ నివేదికను పరిగణలోకి తీసుకొని జగన్ ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్‌ను ఉపసంహరించుకుంటున్నట్లు కోర్టుకు సీనియర్ కౌన్సిల్ సిద్ధార్థ లూత్రా, గుంటూరు ప్రమోద్ కుమార్ తెలిపారు. ఏపీ, కర్నాటక సరిహద్దుల మధ్య వివాదాన్ని తనకు అనుకూలంగా మలుచుకొని అక్రమంగా వేలాది టన్నులు ఇనుప ఖనిజాన్ని తవ్వి ఎగుమతి చేశారు గాలి బ్రదర్స్. ఈ క్రమంలో గాలి బ్రదర్స్‌కు వ్యతిరేకంగా గతంలో ఏపీ ప్రభుత్వం పిటీషన్ దాఖలు చేసింది. ఈ పిటీషన్‌పై గత 15 ఏళ్లుగా సుప్రీంలో విచారణ కొనసాగుతోంది.

## చిక్కుల్లో రాహుల్‌గాంధీ

**● ఎన్నికల కమిషనర్‌పై ఆరోపణలు**

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19:ఓట్ల చోరీపై నిర్వహించిన ప్రెస్ మీట్‌తో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చిక్కుల్లో పడ్డారు. దేశంలో ఓట్ల చోరీపై ఢిల్లీలోని కాంగ్రెస్ కేంద్ర కార్యాలయం ఇందిరా భవన్‌లో రాహుల్ విలేకరుల సమావేశం నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ మీటింగ్‌లో ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌పై సంచలన ఆరోపణలు చేశారు. ఓటు దొంగలను, ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తున్న వ్యక్తులను ఆయన రక్షిస్తున్నారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓ ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ద్వారా ఓట్ల తొలగింపునకు పాల్పడుతున్నట్టు ఆరోపించారు. కర్ణాటకలోని ఆలంద్, మహారాష్ట్రలోని రజోరా నియోజకవర్గాల్లో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రెస్ మీట్‌లో ఓట్లు ఎలా చోరీకి గురవుతున్నాయో వివరిస్తూ ఓ ఫోన్ నంబర్‌ను రాహుల్ ప్రదర్శించారు. అది ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌కు చెందిన అంజనీ మిశ్రా అనే వ్యక్తి ఫోన్ నంబర్. రాహుల్ ప్రెస్ మీట్ తర్వాత ఆ నంబర్‌కు ఫోన్ కాల్స్ వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయంపై అంజనీ మిశ్రా అసహనం వ్యక్తం చేశారు. రాహుల్ ప్రెస్ మీట్ తర్వాత దేశం నలుమూలల నుంచి నిరంతరాయంగా కాల్స్ వస్తున్నట్లు చెప్పారు. ఆ ఫోన్ నంబర్‌ను తాను 15 ఏళ్లుగా ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. అంతేకాదు ఓటరు తొలగింపుకు సంబంధించి తాను ఎలాంటి దరఖాస్తు చేయలేదని వివరించారు. ప్రెస్ బ్రీఫింగ్‌లో రాహుల్ తన నంబర్‌ను ప్రస్తావించడం చూసి షాక్ అయినట్లు చెప్పారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు అంజనీ మిశ్రా మీడియాకు తెలిపారు. ప్రస్తుతం ఈ వ్యవహారం దేశ వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది.

## ఫోన్ ట్యాపింగ్‌పై రేవంత్‌రెడ్డి సంచలన నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

తెలుస్తోంది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని సీబీఐకి అప్పగించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఇప్పటికే ఈ వ్యవహారంపై సిట్‌ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ విచారణలో భాగంగా సిట్ అధికారులు కీలక ఆధారాలను సేకరించారు. ఆ క్రమంలో పలువురిని సైతం విచారించారు. అందులోభాగంగా ముఖ్యమైన ఆధారాలను సేకరించిన సంగతి తెలిసిందే. మరో వైపు రూ. లక్షల కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ వ్యవహారాన్ని సైతం ఇప్పటికే రేవంత్ సర్కార్ సీబీఐకి అప్పగించిన విషయం విదితమే. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ కొలువు తీరింది. అయితే కేసీఆర్ ప్రభుత్వ హయాంలో విపక్ష పార్టీల్లోని కీలక నేతలపైనే కాకుండా.. స్వపక్షంలోని పలువురు నేతల ఫోన్లు సైతం ట్యాపింగ్ గురైనట్లు గుర్తించారు. దీంతో ఈ వ్యవహారంపై రేవంత్ సర్కార్ సిట్‌ను ఏర్పాటు చేసింది. సిట్ దర్యాప్తులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. అంతేకాకుండా.. పలువురు పోలీస్ ఉన్నతాధికారులు సైతం ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో అరెస్టయిన సంగతి తెలిసిందే. ఈ కేసును సైతం సీబీఐకి అప్పగించేందుకు రేవంత్ ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు లక్షల కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించింది. ఎన్నికలకు కొద్ది రోజుల ముందు మేడిగడ్డ బ్యారేజీలోని పిల్లర్లు కుంగాయి. దీంతో బీఆర్ఎస్ ప్రభుత్వంపై నాటి ప్రతిపక్ష పార్టీలు విమర్శలు గుప్పించాయి. దాంతో తాము అధికారంలోకి వస్తే ఈ వ్యవహారంపై విచారణ జరుపుతామని అప్పటి పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. ఆ క్రమంలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను గెలుచుకుంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. దాదాపు 13 నెలల విచారణ అనంతరం నివేదికను ప్రభుత్వానికి అప్పగించింది. ఈ కేసును సైతం సీబీఐకి అప్పగిస్తూ.. రేవంత్ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం విదితమే. అలాగే ఫోన్ ట్యాపింగ్ కేసును సైతం సీబీఐకి అప్పగించాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది.

## బిసిలను మోసం చేసిన కాంగ్రెస్: తీన్మార్ మల్లన్న

(మొదటి పేజీ తరువాయి)

బిసిలకు ప్రతియేటా లక్ష కోట్ల బడ్జెట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో భూమిలేని 18 లక్షల బిసి కుటుంబాల్లో ప్రతి కుటుంబానికి రెండు ఎకరాలు ఇవ్వనున్నట్లు తెలిపారు.అగ్రవర్ణ పేదలకు ఇల్లు కట్టించి ఇస్తామని చెప్పారు. సచార్ నివేదిక ఆధారంగా మైనార్టీల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించనున్నట్లు పేర్కొన్నారు. విద్య, వైద్య రంగాల్లో జనాభా దామాషా ప్రకారం అందరికీ ఫలాలు అందిస్తామని అన్నారు. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు. స్థానికత గుర్తింపు కల్పిస్తామని తెలిపారు. కార్పొరేట్ స్థాయిలో ఉచిత విద్య, వైద్యం అందించడం తమ విధానమని పేర్కొన్నారు. దీనికోసం మేధావులు,

## సమర్థ నీటి నిర్వహణతో కరువును పారద్రోలుతాం

(మొదటి పేజీ తరువాయి)

కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు ప్రాజెక్టులపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఏపీ, తెలంగాణలో మెజారిటీ– ప్రాజెక్టులు తాను ప్రారంభించినవే అని వెల్లడించారు. తొలిసారి అనంతపురంలో రైతులకు పెట్టుబడి రాయితీ ఇవ్వడం ప్రారంభించామని అన్నారు. ఉపాధి లేక పాలమూరు జిల్లా నుంచి వలసలు వెళ్లేవారు అని గుర్తు చేశారు. ఫ్లోరైడ్ బాధిత నల్గొండ జిల్లాకు శ్రీశైలం జలాలు అందించామని తెలిపారు. నల్గొండకు లిఫ్ట్ ద్వారా ఎడమ కాలువ నీళ్లిచ్చామన్నారు. నదుల అనుసంధానంతో సాగుకు ఊతమని వాజ్‌పేయికి సూచించానని తెలిపారు. అప్పుడు టాస్క్‌ఫోర్స్ వేసినా అనంతర పరిణామాలతో ముందుకు సాగలేదన్నారు. నదుల అనుసంధానం చేయాలని ప్రధాని మోదీకి సూచించానని తెలిపారు. నదుల అనుసంధానానికి కొన్ని రాష్ట్రాలు సిద్ధంగా లేవని మోదీ చెప్పారన్నారు. చొరవ చూపిన రాష్ట్రాలు ముందుకెళ్లాలని మోదీ సూచించారని తెలిపారు. సరైన సమయంలో గంగా, కావేరి అనుసంధానం చేపడతామన్నారు. నదుల అనుసంధానం బాధ్యత ఎన్డీయే ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. 2020 కి పూర్తి కావాల్సిన ప్రాజెక్ట్ ను గత ప్రభుత్వం చెడ గొట్టిందన్నారు. ఇది నా పూర్వ జన్మసుకృతం.. మొత్తం 40 నదులు, 19 లక్షల వ్యవసాయ పంపుసెట్లు– ఉన్నాయి. నదులు అనుసంధానించి నీటిపారుదల ప్రాజెక్టులు పూర్తి చేయాలన్నారు. 2014–19 కాలంలో నీటిపారుదలకు రూ.68,417 కోట్లు– ఖర్చు చేశామన్నారు. వైసీపీ పాలనలో రూ.28,376 కోట్లు– మాత్రమే ఖర్చు చేశారు. ఈ ఏడాది నీటిపారుదలకు రూ.12,454 కోట్లు– ఖర్చు చేశాం. ఐదేళ్లలో నీటిపారుదలకు రూ.70 వేల కోట్లకుపైగా ఖర్చు చేస్తామన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాజెక్టుల పూర్తికి చర్యలు చేపడతామన్నారు. మేజర్, మీడియం రిజర్వాయర్లలో 94 శాతం నీళ్లు వచ్చాయన్నారు. ఏ పని చేసినా కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చి చేస్తుంది. మాకు నీళ్లు కావాలి అని ప్రకాశం జిల్లా వాళ్ళు చాలా సందర్భాల్లో అడిగారు. వెలిగొండ కు నీళ్లు ఇచ్చామని వైసిపి అబద్దాలు చెప్పింది. 2059 కోట్ల ఖర్చు తో వచ్చే జులైకు ప్రకాశంలో కనిగిరి.. మార్కాపురం.. ఎర్రగొండపాలెం..కు నీళ్లు ఇచ్చే ఏర్పాటు– చేస్తామని సీఎం తెలిపారు. గత 5 సంవత్సరాల ప్రభుత్వ కాలంలో ప్రాజెక్ట్ లకు గ్రీజ్ కూడా పెట్టలేదు.. శ్రీశైలం ప్రాజెక్టు కు 204 కోట్ల తో టెండర్ల కు ఆహ్వానం.. వైసిపి పార్టీ కి సాగునీటి పై సరి అయిన విధానం లేదని సె–టైర్లు వేసిన ముఖ్యమంత్రి... అసెంబ్లీ హాలులో గత వైసీపీ ప్రభుత్వంలో సాగునీటి ప్రాజెక్టు ల పై మాజీ ముఖ్యమంత్రి తోపాటు–, మంత్రులు మాట్లాడిన వీడియోలను అసెంబ్లీలో ప్రదర్శించిన ముఖ్యమంత్రి... కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదు... సంకల్పబలం గట్టిగా ఉంది కాబట్టి పులివెందులకు సైతం నీటిని ఇచ్చాం అని చెప్పారు. దీని ద్వారా 40 టీ–ఎంసీల నీళ్లు తరలించగల్గుతున్నాం. హంద్రీనీవా మార్గంలో 6 రిజర్వాయర్లు పూర్తి చేశాం. తుంగభద్ర ప్రాజెక్టులో దెబ్బతిన్న 33 గేట్ల మరమ్మతులు చేశాం. శ్రీశైలం స్పిల్‌వే రక్షణకు రూ.204 కోట్లతో –టెండర్లు పిలిచాం. త్వరలో పూర్తిచేస్తాం. సోమశిల ప్రాజెక్టు మరమ్మతులు వచ్చే సీజన్‌కల్లా పూర్తి చేస్తాం. గత పాలనలో చిత్తూరు జిల్లాలో ప్రీ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు చేపట్టారు. వైకాపా వర్గీయుల కోసం రూ.2,144 కోట్లతో ప్రాజెక్టు చేపట్టారు. నిబంధనలు ఉల్లంఘించడంతో ఎన్‌జీటీ– సుప్రీం కోర్టుకు వెళ్లింది. పనులు నిలిపివేయించిన కోర్టు.. రూ.100 కోట్లు– ఫైన్ వేసి, రూ.25 కోట్లు– కట్టాలని చెప్పింది. వైకాపా నేతలు చేసిన తప్పులకు ప్రభుత్వం రూ.25 కోట్లు– జరిమానా కట్టింది‘ అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## సెప్టెంబర్ 30లోపు స్థానిక ఎన్నికలు అసాధ్యం

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. అసెంబ్లీ వేదికగా మాజీ మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్ తమకు 37 మంది ఎమ్మెల్యేల బలం ఉందని, సమయం కేటాయించాలని కోరారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఆయన బీఆర్ఎస్, బీజేపీ, ఇతర పార్టీలకు సంబంధించిన పలు అంశాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ కుటుంబంలో అంతర్గత కలహాలు ఉన్నాయని, కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ దర్యాప్తును కేంద్రం అడ్డుకుంటోందని ఆరోపించారు. కేసీఆర్, కేటీ–ఆర్, హరీష్ రావు, సంతోష్ రావు కలిసి ఒక ఆడపిల్ల (కవిత)పై దాడి చేయాలని చూస్తున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఇది వారి కుటుంబ సమస్య అని, దీనికి తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. నేను ఎక్కడా కవితకు సపోర్ట్ చేయడం లేదు. ఇది వారి ఇంటి సమస్య. ఆస్తి తగాదాల వల్ల వారి కుటుంబ సమస్యలు బజారున పడ్డాయి. ప్రజలు కేసీఆర్ కుటుంబాన్ని తిరస్కరించారు. ఆ నలుగురిని తెలంగాణ ప్రజలు బహిష్కరించారని రేవంత్ రెడ్డి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ దర్యాప్తు చేయిస్తామని గతంలో కిషన్ రెడ్డి చెప్పారని, కానీ ఇప్పుడు ఎందుకు వెనకడుగు వేస్తున్నారని సీఎం రేవంత్ ప్రశ్నించారు. సీబీఐకి అప్పగిస్తే 48 గంటల్లో దర్యాప్తు జరుపుతామని కిషన్ రెడ్డి గతంలో చెప్పారు. కానీ ఇప్పటివరకు ఎందుకు మాట్లాడటం లేదు? కేటీఆర్ ఏం చెబితే కిషన్ రెడ్డి అది చేస్తారు. సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేస్తే అన్ని వివరాలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఈ కేసు నుంచి సీబీఐ మొదటి నుంచి దర్యాప్తు చేయాలి. రాష్ట్ర ప్రభుత్వ నివేదిక ఆధారంగా దర్యాప్తు చేస్తే అన్ని వివరాలు బయటకు వస్తాయి. కాళేశ్వరం సీబీఐ విచారణ జరపకుండా కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. హైదరాబాద్ మెట్రో రైలుపై మాట్లాడుతూ, ఎల్ అండ్ టి తీసుకునే నిర్ణయాలపై ప్రభుత్వం ఆలోచిస్తుందని చెప్పారు. ‘ఎల్ అండ్ టి ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పని చేయాలి. కేంద్ర ప్రభుత్వం ఎల్ అండ్ టితో ఒప్పందం కుదుర్చుకోవాలని చెబుతోంది. ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం బయటకు పోతుందని ఎక్కడ చెప్పలేదని రేవంత్ రెడ్డి అన్నారు. డ్రగ్స్ నియంత్రణకు తమ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి డ్రగ్స్‌ను కంట్రోల్ చేస్తున్నాం. మా ఈగల్ టీం గోవా వెళ్లి డ్రగ్స్‌తో సంబంధం ఉన్నవారిని పట్టుకుంది. హైదరాబాద్‌లో దొరికిన డ్రగ్స్ తయారీ కంపెనీ గత ప్రభుత్వంలోనే ఏర్పడింది. కేటీఆర్ బామ్మర్ది ఫామ్‌హౌస్‌లో డ్రగ్స్‌తో దొరికారని ఆరోపించారు. 2014–19 మధ్య టీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క మహిళా మంత్రి కూడా లేరని విమర్శించారు. మహిళా రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని, చట్టసభల్లో, లోకల్ బాడీ ఎన్నికల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. కండువాలు కప్పినంత మాత్రాన పార్టీ మారినట్లు– కాదు. హరీష్ రావే మాకు 37 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉందని అసెంబ్లీలో చెప్పారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హతపై స్పీకర్ నిర్ణయం తీసుకుంటారని రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహిస్తాం. డ్రగ్స్ కట్టడిలో మా రాష్ట్ర పోలీసులు దేశంలోనే నెంబర్ వన్‌గా ఉన్నారు. 2034 కల్లా ట్రిలియన్ డాలర్ల, 2047 కల్లా మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారాలనేది మా లక్ష్యం. దేశ జీడీపీలో 10 శాతం తెలంగాణ నుంచే రావాలనేది మా ధ్యేయం అని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇదిలావుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో న్యూజెర్సీ గవర్నర్ ఫిలిప్ డి.మర్ఫీ ఢిల్లీలో శుక్రవారం భేటీ– అయ్యారు. విద్యా, గ్రీన్ ఎనర్జీ, ఎంటర్‌టైన్‌మెంట్, మౌలిక వసతులు , మూసీ రివర్ ఫ్రంట్ తదితర అంశాలపై ముఖ్యమంత్రి... న్యూజెర్సీ గవర్నర్ చర్చించారు. తెలంగాణ విజన్ 2047 సాధనలో తమ ప్రభుత్వం చేస్తున్న కృషిని ముఖ్యమంత్రి వివరించారు. ఐటీ–, ఫార్మా రంగంలో తెలంగాణ రాష్ట్రం ప్రాధాన్యాన్ని సీఎం తెలియజేశారు. భేటీలో గవర్నర్ సతీమణితో పాటు– న్యూజెర్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## మళ్లీ కాంగ్రెస్‌ను నమ్మితే నట్టేట ముంచుతారు

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ భవన్‌లో జరిగిన జూబ్లీహిల్స్ ఎర్రగడ్డ డివిజన్ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. హైదరాబాదులో ప్రభుత్వ స్థలాల్లో ఉన్న లక్ష మందికి గతంలో ఇళ్ల పట్టాలు ఇచ్చారన్నారు. లక్ష మందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించింది నిజం కాదా అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని ఒక్కో నియోజకవర్గానికి మూడు వేల ఇండ్లు ఇచ్చిన ఘనత కేసీఆర్‌ది అని పేర్కొన్నారు. పక్క బస్తీలోకి వచ్చిన బుల్డోజర్ కచ్చితంగా రేపు మీ ఇంటి ముందు కూడా వస్తుందని పేర్కొన్నారు. పేదవాడి కడుపు కొడుతున్న ఈ ప్రభుత్వానికి కచ్చితంగా బుద్ధి చెప్పాలి అని కేటీఆర్ సూచించారు. ముఖ్యమంత్రి అన్న తిరుపతి రెడ్డి దుర్గం చెరువుల ఇల్లు కడితే హైడ్రా బుల్డోజర్ ఎందుకు పోదని నిలదీశారు. చెరువుల్లో ఇండ్లు కట్టుకున్న మంత్రుల జోలికి హైడ్రా పోవడం లేదని మండిపడ్డారు. కొడంగల్‌లో రేవంత్ రెడ్డి సొంత ఇల్లు రెడ్డి కుంటలో ఉన్నది నిజం కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి పొరపాటున ఓటేస్తే మీ వేలుతో మీ కంటినే పొడుచుకున్నట్టు అవుతుందని సూచించారు. వంద రోజుల్లో అన్ని హామీలను అమలు చేస్తామని కాంగ్రెస్ దారుణంగా తెలంగాణ ప్రజలను మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇంట్లో ఉన్న ఇద్దరు వృద్ధులకు పెన్షన్, ఆడబిడ్డలకు నెలకు 2,500 ఇస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పింది అని కేటీఆర్ ధ్వజమెత్తారు. కేంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించింది. కళ్యాణ లక్ష్మి కింద కేసీఆర్ కేవలం లక్ష రూపాయలు ఇస్తున్నారని, మేం అధికారంలోకి వస్తే తులం బంగారం కూడా ఇస్తామని కాంగ్రెస్ నేతలు అబద్ధపు మాటలు చెప్పారని గుర్తుచేశారు. చదువుకునే ఆడపిల్లలకి స్కూటీలు ఇస్తామన్నారు. స్కూటీలు లేవు కానీ కాంగ్రెస్ నేతల లూటీ మాత్రం ఆగడం లేదని కేటీఆర్ విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇండ్లు కూలగొట్టడమేమని ఎద్దేవా చేశారు. హైదరాబాదులోని బస్తీ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడ తమ ఇంటిని కూలగొడుతుందో అని భయంతో బతుకుతున్నారు. తన ఇల్లు కూలగొడతారన్న భయంతో కూకట్ పల్లిలో బుచ్చమ్మ అనే మహిళ ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుందని ఆవేదన వ్యక్తంచేశారు. కేసీఆర్ అధికారంలో ఉన్న పదేళ్లు ఏ రోజూ పేదోడి ఇంటిని కూలగొట్టలేదు.కసులకు భయపడితే లీడర్లు కాలేరు. న్యాయం కోసం ధర్మం కోసం కొట్లాడాలి. 420 హామీల అమలు ఎప్పుడు అని కాంగ్రెస్ నేతలను ఎక్కడికక్కడ నిలదీయండి. మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతమ్మను గెలిపించుకునే బాధ్యత బీఆర్ఎస్ కార్యకర్తలు అందరి మీద ఉంది. చరిత్రలో తొలిసారిగా కాంగ్రెస్ ప్రభుత్వంలో ముస్లిం మంత్రి గానీ, ముస్లిం ఎమ్మెల్యే గాని, ముస్లిం ఎమ్మెల్సీ గాని లేరు. అమీర్ అలీ, అజారుద్దీన్‌లకు టికెట్లు ఇవ్వకుండా కాంగ్రెస్ మోసం చేసింది. తాను మోడీ దగ్గర స్కూల్‌కు, చంద్రబాబు దగ్గర కాలేజీకి వెళ్లి, రాహుల్ గాంధీ దగ్గర ఉద్యోగం చేస్తున్నా అని రేవంత్ చెప్పుకుంటున్నాడు. కేసీఆర్ దగ్గర హైస్కూల్ చదువుతుంటే ఫేయిల్ అయిండని పార్టీ నుంచి వెళ్లగొట్టారు. ఆ విషయాన్ని రేవంత్ గమనించాలని కేటీఆర్ సూచించారు.

## తుమ్మడిహట్టిపై హరీష్ అబద్దాలు

(మొదటి పేజీ తరువాయి)

మాజీ మంత్రి హరీష్ రావు చేసిన వ్యాఖ్యలపై మంత్రి ఉత్తమ్ తీవ్రంగా స్పందించారు. తుమ్మడిహట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణానికి రూ.35 వేల కోట్లు ఖర్చు అవుతుందని, 4.47 లక్షల ఎకరాలకు ఆయ కట్టు అందుతుందని హరీష్ రావు చేసిన ప్రకటన అసత్యమని ఆయన స్పష్టం చేశారు. ఇలాంటి పరిస్థితిలో హరీష్ రావు అంచనాలు ఎలా చెబుతారు? ఇది ఆయన అతితెలివి తేటలకు అద్దం పడుతున్నట్లే అని ఉత్తమ్ అన్నారు. హరీష్ రావు చేస్తున్న 35 వేల కోట్ల వ్యయం, 4.47 లక్షల ఎకరాల ఆయకట్టు– ప్రకటనలు అవాస్తవమని, ఇవి పూర్తిగా ప్రజలను తప్పుదోవ పట్టించే ఉద్దేశ్యంతోనే చేస్తున్నారని ఆరోపించారు. కానీ హరీష్ రావు లాంటి నేతలు అసత్య ప్రచారం చేయడం తగదు. తెలం గాణ సమాజం ఇలాంటి వ్యాఖ్యల పట్ల అప్రమత్తంగా ఉండాలి‘ అని మం త్రి

## నగరంలో కురుస్తున్న వర్షాలతో అప్రమత్తం

(మొదటి పేజీ తరువాయి)

వచ్చే మూడు రోజుల వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలతో అధికారులు విధుల్లో ఉండాలని ఆదేశలు జారీ చేశారు. లోతట్టు– ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు ఇబ్బందుల గురించి పిర్యాదులు చేస్తే వెంటనే స్పందించాలని ఆదేశించడం జరిగింది . ప్రజలు పిర్యాదు చేసే టోల్ ఫ్రీ నెంబర్‌లను.. టీ–వీలు, సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు తెలిసేలా చేయాలని కోరారు. పునరావాస కేంద్రాల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని సూచించడం జరిగింది. రైల్వే అండర్ బ్రిడ్జిల వద్ద వాహనదారులు జాగ్రత్తగా వెళ్లేలా అక్కడ పోలీస్ సిబ్బందిని ఏర్పాటు– చేయాలని తెలపారు. భారీ వర్షం కురిసినప్పుడు వరద నీరు పోవడానికి మ్యాన్ హోల్‌లు ఉండేలా చూసుకోవాలని.. ప్రమాదాలు జరగకుండా అక్కడ జిహెచ్ఎంసి సిబ్బంది నిరంతరం పర్యవేక్షించాలని మంత్రి సూచించారు.విద్యుత్ స్తంభాల, విద్యుత్ తీగల వద్ద జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. భారీ వర్షాలు కురిసే

## ప్రధాని మోడీ జన్మదినం పురస్కరించుకొని సేవాపక్షం, స్వచ్ఛభారత్ కార్యక్రమలు :మెదక్ జిల్లా కన్వీనర్ నత్తి మల్లేష్





**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం జీడిపల్లి గ్రామంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం పురస్కరించుకొని సేవాపక్షం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జీడిపల్లి గ్రామంలోని హనుమాన్ టెంపుల్ ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమం తో పాటు పలు కార్యక్రమలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో సేవాపక్షం జిల్లా కన్వీనర్ నత్తి మల్లేష్ ముదిరాజ్ , బక్క వెంకటేష్, సేవా పక్షం మండల కన్వీనర్ నరేష్ గౌడ్, మాజీ మండల అధ్యక్షులు కమ్మరి నరేందర్ చారి, మండల ప్రధాన కార్యదర్శి కరాట మల్లేష్, మండల ఉపాధ్యక్షులు చాకలి మల్లేష్, మురళి ,మండల నాయకులు మామిండ్ల ప్రణయ్, లింగం రమేష్, నరేష్ , ప్రవీణ్, గణేష్,నాగు , స్వామి,రజనీకాంత్, కనకరాజు, వీరేష్ తదితరులు పాల్గొన్నారు?

# పెట్రోల్ పోసుకొని చనిపోతా

**- తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన..**
**- తప్పుడు రిజిస్ట్రేషన్ చేశారు అంటూ ఆందోళన.**
**- పెట్రోల్ పోసుకుని చనిపోత అంటూ ఆందోనల**





**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** మెదక్ జిల్లా మనోహరబాద్ తహసిల్దార్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత అన్యాయంగా లంచం తీసుకొని దొంగ రిజిస్ట్రేషన్ చేసి తల్లిని రోడ్డుపాలు చేశారు అంటూ బాధితుల ఆందోళన రంగంలోకి దిగినా పోలీసులు..మనోహరబాద్ మండల పరిధిలోనీ అగ్రహారం వెంకటాపూర్ గ్రామానికి చెందిన గంగా మాధవి భర్త రాములు అనారోగ్యంతో చనిపోగా ఆమెకు ఇద్దరు కుమారులు ఉండగా పెద్ద కుమారుడు గౌరీ శంకర్ గతంలో చనిపోగా చిన్న కుమారుడు కుమార్ పని చేస్తున్న వద్ద గోడకులి చనిపోవడంతో కుమార్ పేరుమీద ఉన్న తల్లి మాధవి ప్రమేయం లేకుండా కోడలు పేరు మీద చేసాడని ఆందోళనకు దిగారు.తహసిల్దార్ వద్దకు వెళ్ళి ఆందోళన చేశారు.భర్త ఇద్దరు కుమారులు చనిపోగా ఒక్కదాన్ని అనాథగా మారాను అని శోకించారు.దీనితో తహసిల్దార్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత నెలకొంది..తహసిల్దార్ ఆంజనేయులు వివరాణ –: వివరణ కోరగా చట్ట ప్రకారం భర్త పేరు మీద ఉన్న ఆస్తిని అతను చనిపోతే భార్యకి చెందడం చట్టంలో ఉంది కాబట్టి దీనికి ఎలాంటి వ్యతిరేకత రాలేదు కాబట్టి పలు మార్లు నోటీసులు జారీ చేసి ఎటువంటి ప్రయోజనం లేకపోవడంతో చట్ట ప్రకారం చనిపోయిన భర్త ఆస్తిని భార్యకు మార్పిడి చేశానని తెలిపారు.

# శివశక్తి ఆధ్యాత్మిక చైతన్య వేదిక

**- గ్రామ గ్రామానా హైందవ చైతన్యం దేశం కోసం, ధర్మం కోసం**



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్**
సంగారెడ్డి జిల్లా సదాశివపేట అధ్యక్షుడిగా డాకూర్ శివ గౌడ్ ఎన్నికసంగారెడ్డి జిల్లా శివశక్తి ఆధ్యాత్మిక చైతన్య వేదిక కమిటీ జిల్లా అధ్యక్షుడిగా డాకూర్ శివ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ జిల్లా శివశక్తి సమన్వయకర్త పట్నం సురేష్ నేత మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇప్పపల్లి చంద్రశేఖర్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.డాకూర్ శివ గౌడ్ ఎన్నో సంవత్సరాలుగా హిందూ చైతన్య కార్యక్రమాల్లో శివశక్తి వేదిక కార్యకలాపాలలో చురుకైన పాత్ర పోషించారు. సమాజానికి యువతకు ఆయన చూపిన మార్గదర్శకత్వం విశేషమని నాయకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా పట్నం సురేష్ నేత మాట్లాడుతూ డాకూర్ శివ గౌడ్ గారి ఎన్నిక మా వేదికకు కొత్త శక్తిని ఇచ్చింది. భవిష్యత్తులో హిందూ చైతన్య వేదిక శివశక్తి మరింత బలంగా ముందుకు సాగుతుంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# కల్లు దుకాణాలపై చర్యకు తీసుకోండి

**- అధికారులకు ముప్పిరెడ్డిపల్లి గ్రామస్థుల వినతి**





**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** అక్రమంగా పరిమితిని మించి మత్తు పదార్థాలతో కల్తీకల్లు తో పాటు మద్యం విక్రయిస్తున్న దుకాణాలపై చర్యలు తీసుకోవాలని మనోహరబాద్ మండలం ముప్పిరెడ్డిపల్లి గ్రామస్థులు వినతిపత్రం గురువారం నాడు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,అదనపు కలెక్టర్ నాగేష్, ఎక్సైజ్ సూపర్డెంట్ శ్రీనివాస్ రెడ్డి, ఎక్సైజ్ సీఐ ముస్తఫా, తూప్రాన్ సీఐ రంగా కృష్ణ, ఎస్ ఐ సుభాష్ గౌడ్ లకు పిర్యాదు అందజేశారు.గ్రామంలో పోటాపోటీగా మత్తు ఎక్కువ కలుపుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న కళ్ళు దుకాణాలపై కటినంగా చర్యలు తీసుకోవాలని కోరారు.గ్రామస్థులు అందరూ కలిసికట్టుగా గ్రామ పంచాయతీ దగ్గర మాట్లాడిన వినకుండా మాకు అధికారులు తెలుసు అంటూ ప్రజల భయాందోళనకు గురి చేస్తున్న దుకాణ దారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అదే కాకుండా పర్మిషన్ తీసుకున్న చోట కాకుండా వారి ఇష్టానుసారంగా రోడ్డుపై దుకాణాలు పెడుతూ రోడ్డుకు అడ్డుగా వాహనాలు పెడుతూ రాకపోకలకు ఇబ్బందులకు గురిచేస్తున్నారు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.?

# ఘనంగా ఎంఈఓ రాంబాబు ఉద్యోగ విరమణ

**- విద్యారంగానికి అంకితభావంతో సేవలందించన వ్యక్తి అని పలువురు ప్రశంసలు ఎంపీఆర్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా ఉద్యోగ విరమణ సన్మాన సభ**









**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:**
గుమ్మడిదల మండల విద్యాధికారి,బొంతపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాస్యం రాంబాబు ఉద్యోగ విరమణ సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీఆర్ఆర్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం ఘనంగా ఉద్యోగ విరమణ సన్మాన సభ నిర్వహించారుఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు రాంబాబు 42 సంవత్సరాలపాటు విద్యారంగానికి అంకితభావంతో సేవలందించి, అనేకమంది విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చారని ప్రశంసించారు. ఉపాధ్యాయులు ఆయనను ఆదర్శంగా తీసుకుని బాధ్యతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఉద్యోగ విరమణ పొందిన రాంబాబు మాట్లాడుతూ, విద్యారంగానికి తన వంతు సేవ అందించగలిగినందుకు సంతృప్తిగా ఉందని తెలిపారు.బొంతపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా కూడా చిరస్మరణీయ సేవలు అందించానని నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల సందడి మధ్య రాంబాబు భావోద్వేగంతో మాట్లాడారు.
విద్యారంగానికి తన వంతు సేవ అందించగలిగానన్న ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పరశురాం, మున్సిపాలిటీ కమిషనర్ దశరథ్, మాజీ జడ్పీటీసీ కుమార్ గౌడ్,మాజీ సర్పంచ్ నర్సింహారెడ్డి, ఎంఈఓలు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు

# పటాన్చెరులో ఘనంగా ఎమ్మెల్యే జిఎంఆర్ జన్మదిన వేడుకలు

**- ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ..**
**దేవాలయాలు, దర్గాలలో ప్రత్యేక ప్రార్థనలు**






**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:**
పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆయన అభిమానుల, కార్యకర్తలు పటాన్చెరులో ఘనంగా నిర్వహించారు. జిఎంఆర్ యువసేన ఆధ్వర్యంలో పటాన్చెరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం మార్కెట్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వివిధ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో మూడుసార్లు ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించిన గూడెం మహిపాల్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారు అభిలాషించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం కార్పోరేటర్ పుష్ప నగేష్, రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, షకీల్, మైనార్టీ నాయకులు, సీనియర్‌నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గర్భవతులకు ఆకుకూరలు ఎంతో ఆరోగ్యం

**- గర్భవతులకు ఫుడ్ స్టాల్ డిస్ప్లే ఏర్పాటు**





**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :**తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రిలో పోషణ మాసం సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ శివకుమారి, ఆస్పత్రి సూపరిండెండెంట్ డాక్టర్ అమర్ సింగ్ ఆధ్వర్యంలో తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఫుడ్ స్టాల్ ఏర్పాటు చేసి గర్భవతులు తినే ఆహార పదార్థాలపై అవగాహన కల్పించారు, ఆహారంతో పాటు అనేక రకాల తృణధాన్యాలు, ఆకుకూరలు మార్కెట్ లో దొరికే పండ్లు, ఫుడ్ స్టాల్ ఏర్పాటు చేసి వాటి యొక్క ప్రాముఖ్యతను గర్భవతులకు తెలియజేశారు, గర్భవతి, తల్లి సరైన సమతుల పూర్తిగా ఆహారం తీసుకోవాలని ఎప్పటికప్పుడు బిడ్డ ఎదుగుదలను తెలుసుకుంటూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు, పిల్లలు పుట్టినప్పటి నుండి మొదటి మూడు సంవత్సరాల లోపు సరైన ప్రేరణ, పోషణ అందించి పిల్లలకు అందించాలన్నారు, ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ అమర్ సింగ్, వంశీకృష్ణ, కుమార్, మాణిబాబు,పద్మజ, హాస్పిటల్ సిబ్బంది, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు

# బొల్లారం ప్రధాన రహదారి ముంపు నుండి విముక్తి కల్పించండి : ఆనంద్ కృష్ణారెడ్డి వినతి





**జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:**
గత కొన్నేళ్లుగా ప్రధాన రహదారి చిన్నపాటి వర్షానికి ముంపుకు గురై ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నా చర్యలు తీసుకోవడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బొల్లారం బిజెపి పట్టణ అధ్యక్షుడు కేజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ధ్వజమెత్తారు. ఐడిఎ బొల్లారం నుంచి బొల్లారం పట్టణంలోకి ప్రవేశించడానికి వాడుకునే ప్రధాన రహదారి చిన్నపాటి వర్షానికి నీరు నిలిచిపోయి ఆ రహదారి గుండా రాకపోకలకు తీవ్రంగా అంతరాయం ఏర్పడుతుందని ఆయన అన్నారు. ముఖ్యంగా వివిధ పరిశ్రమలకు విధులకు హాజరు కావడం కోసం మహిళలు, పురుషులు నడుచుకుంటూ వెళ్ళుతుంటారని, అలా విధులకు వెళ్తున్న వారు నీరు నిలిచిపోయి ఉండడం వలన, మరియు వాహనాలు ప్రయాణం చేస్తూ ఉండడం వల్ల అనేక ఇబ్బందులు పెడుతున్నారని ఆయన చెప్పారు. పరిశ్రమలు, ప్రజల నుంచి పెద్ద మొత్తంలో పన్నులు వసూలు చేస్తున్నా ప్రజలకు అత్యంత అవసరమైన రహదారిని సక్రమంగా నిర్మించడంలో అధికారులు విఫలమౌతుండడం పట్ల ఒకింత ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి తక్షణం ముంపుకు గురైన రహదారి పనులు పూర్తి చేసి ప్రజలను ఇబ్బందులు నుంచి కాపాడాలని ఆయన మున్సిపల్ కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు. తమ విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకోకపోతే తమ బిజెపి పార్టీ తరపున మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం

# సింగిరెడ్డి మాధవరెడ్డి 16 వ వర్ధంతి

**- నివాళుర్పించిన సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి**
**- మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ**



**మేడ్చల్ వాస్తవ తెలంగాణ** మేడ్చల్ పట్టణంలోని గౌడవెల్లిలో స్వాతంత్ర్య సమరయోధులు స్వర్గీయ సింగిరెడ్డి మాధవరెడ్డి 16వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆయన తనయుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి మాధవరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా రీజనల్ ట్రాన్స్ పోర్ట్ ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి,మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దుర్గం శివ శంకర్ ముదిరాజ్,మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ అధ్యక్షులు గువ్వ రవి ముదిరాజ్,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్,మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి,గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయిపేట శ్రీనివాస్ కురుమ,మేడ్చల్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఉదండపురం సత్యనారామణ,మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ,రామన్నగారి సంతోష్ గౌడ్, గుండ్ల పోచంపల్లి మాజీ సర్పంచ్ బెర్రీ ఈశ్వర్,చీర్ల రమేష్ కురుమ,బత్తుల శివ కుమార్ యాదవ్,మర్రి నర్సింహ్మా రెడ్డి,భేరి ఈశ్వర్,పోచయ్య,వరదా రెడ్డి,ఏ విగ్నేశ్వర్ రెడ్డి సంజీవరావు,సల్లా వెంకటేష్ యాదవ్,టైలర్ రాజు గౌడ్,నాగేష్,దొడ్లమోహన్,బట్టి కాడి విజయ్,బాపురెడ్డి మేడ్చల్ మున్సిపాలిటీ,ఉమ్మడి మేడ్చల్ మండల,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,యువకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మహారాజ్ పేట్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పారిశుధ్యం పై వ్యాసరచన పోటీ

**- విద్యార్థులు పారిశుధ్యం పై అవగాహన కలిగి ఉండాలి**
**- శంకర్ పల్లి ఎంపీడీవో వెంకయ్య గౌడ్, మహారాజ్ పేట్ మాజీ సర్పంచ్ దోసాడా నరసింహారెడ్డి.**







**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్**
విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు పారిశుధ్యం పై కూడా అవగాహన కలిగి ఉండాలని శంకర్ పల్లి ఎంపీడీవో వెంకయ్య గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని మహారాజ్ పేట్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పారిశుధ్యం పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం 17 సెప్టెంబర్ నుండి అక్టోబర్ 2 వ తేదీ వరకు జరుగుతున్నాయని అందులో భాగంగా శుక్రవారం మహారాజ్ పేట్ పాఠశాల విద్యార్థులకు పారిశుధ్యం పై అవగాహన కల్పించడానికి వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు పాఠశాల పరిసరాలతో పాటు, తమ ఇండ్ల పరిసరాలను పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దోసాడ నరసింహారెడ్డి, ఏపీవో నాగభూషణం, మహారాజ్ పేజ్ గ్రామ పంచాయతీ కార్యదర్శి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నాగారం లో వర్షపు నీటితో రోడ్లు జలమయం
## అనారోగ్యులకు వైద్య సాయం, రహదారుల తాత్కాలిక మూసివేత

**- పర్యటించినా కమిషనర్**








**కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ పరిధిలో భారీ వర్షాలు కురుస్తుండటంతో పలు కాలనీలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. వరద ఉధృతి వల్ల లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు.ఇంటి ప్రహరిగోడ కూలిన ఘటన: విజయపురి కాలనీలో నాళా ఒడ్డున ఉన్న ఓ ఇంటి ప్రహరిగోడ మరియు పునాదులు వరద నీటి తీవ్రతకు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఇంటి నిర్మాణం క్షణాల్లో కూలిపోయే పరిస్థితి ఏర్పడటంతో, మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు అధికారులు వేగంగా స్పందించి, ఆ కుటుంబాన్ని వారి సామగ్రితో పాటు సురక్షిత ప్రాంతానికి తరలించారు.అరవింద్ నగర్‌లో అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి వైద్యం:అరవింద్ నగర్ కాలనీలో వరదనీరు రోడ్డుపైకి పొంగి ప్రవహించడంతో, అక్కడ నివసిస్తున్న ఓ వ్యక్తి అనారోగ్యానికి గురయ్యారు. ఈ విషయం తెలుసుకున్న అధికారులు వెంటనే స్పందించి, ఆటో రిక్షా ద్వారా సమీప ఆసుపత్రికి తరలించి వైద్య సహాయం అందించారు.
రోడ్డు మూసివేత:రాంపల్లి చర్లపల్లి మార్గంలో గల ప్రధాన నాళా మీదుగా నీటి ప్రవాహం ఉధృతంగా కొనసాగుతోంది. ప్రమాదాలను నివారించేందుకు మున్సిపల్ అధికారులు ఆ రహదారిని తాత్కాలికంగా మూసివేశారు. ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాలను ఉపయోగించాలని సూచించారు.నివాస కేంద్రం పేరులొకేషన్ ఇన్‌చార్జ్ పేరు1అరవింద్ నగర్ కమ్యూనిటీ హాల్ .అనిల్ కుమార్ (వార్డ్ ఆఫీసర్)రాచా రామ్ రెడ్డి ఫంక్షన్ హాల్మహేష్ ఠాకూర్ (బిల్ కలెక్టర్ )
3గొడుమకుంట వార్డ్ ఆఫీస్మహేష్ ప్రసాద్ (బిల్ కలెక్టర్ )
4బొగరం వార్డ్ ఆఫీస్ పి. రవీంద్రనాథ్ (బిల్ కలెక్టర్ )
5కరీంగూడా వార్డ్ ఆఫీస్ బి. ధర్మారెడ్డి ఆర్ ఐ
6రాంపల్లి దయారా వార్డ్ ఆఫీస్బి. ధర్మారెడ్డి ఆర్ ఐ7ఎస్సీ కమ్యూనిటీ హాల్ రాజ్ కుమార్ (బిల్ కలెక్టర్ ), రమేష్ (బిల్ కలెక్టర్ )ప్రజలకు మున్సిపల్ అధికారుల విజ్ఞప్తి:వర్షం ప్రభావితుల కోసం ఏర్పాటు చేసిన అత్యవసర నివాస కేంద్రాల్లో బాధితులకు తక్షణ అవసరాలపై పూర్తి దృష్టి సారించారు. ప్రస్తుతానికి భోజన సదుపాయాలు, శుద్ధమైన మంచి నీరు, మరియు ఇతర ప్రాథమిక అవసరాలను అక్కడే అందించేందుకు మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టారు.ప్రతీ కేంద్రంలో వాలంటీర్లు, వార్డ్ సిబ్బంది నియమితులయ్యారు. వర్ష ప్రభావితులు అవసరమైన సాయం కోసం నివాస కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# జిన్నారం గురుకుల పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:**
జిన్నారం,గుమ్మడిదల మండలంలోని గురుకుల పాఠశాలలతో పాడు ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో శుక్రవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. దసరా సెలవుల నేపథ్యంలో ముందుగానే ఈ వేడుకలను నిర్వహించినట్లు పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు.
విద్యార్థులు వివిధ రకాల పుష్పాలతో బతుకమ్మను సుందరంగా అలంకరించి గౌరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి ఆటపాటలతో బతుకమ్మ ఆడుతూ తెలంగాణ సాంప్రదాయ సంస్కృతిని ప్రతిబింబించారు. తర్వాత బతుకమ్మలను స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ బతుకమ్మ వేడుకలు విద్యార్థుల్లో సమైక్యత, పరస్పర సహకారం, మానసిక వికాసాన్ని పెంపొందించడంలో దోహదం చేస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ కార్యాలయంలోకి జిల్లా రిజిస్టర్ కార్యాలయం



**మేడ్చల్ వాస్తవ తెలంగాణ** జిల్లా పరిషత్ కార్యాలయంలోకి జిల్లా రిజిస్టర్ కార్యాలయాన్ని తరలించడానికి పంచాయతీ రాజ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్ ఉత్తర్వులు జారీ చేశారు. మండల పరిషత్ కార్యాలయంలోకి సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని తరలించనున్నారు. త్వరలో తరలింపు ప్రక్రియను చేపట్టనున్నారు. మేడ్చల్ లో జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఒకే చోట అద్దె భవనంలో కొనసాగుతున్నాయి. ఈ భవనం లో కనీస అవసరాలు లేవు. రెండు కార్యాలయాలు ఒకే చోట ఉన్నందున నిత్యం రద్దీ ఉంటుంది. వాహనాలు పెద్ద సంఖ్యలో వస్తాయి. పార్కింగ్ లేనందున ఇబ్బందులు ఎదురయ్యేది. జాతీయ రహదారి మీద తరచూ ట్రాఫిక్ సమస్య ఏర్పడేది. అర్బన్ జిల్లా మారినప్పటి నుంచి ఈ కార్యాలయాలను జిల్లా మండల పరిషత్ కార్యాలయాల్లోకి తరలించాలని వివిధ పార్టీల నాయకులు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఇక్కడ రెండు విశాలమైన భవనాలు ఉన్నాయి. పార్కింగ్ కు అనువైన స్థలం కూడా ఉంది. రిజిస్ట్రేషన్ కార్యాలయాలు మండల జిల్లా పరిషత్ కార్యాలయాల్లోకి తరలించాలని నిర్ణయించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# చందిప్ప మరకత శివాలయంలో పూజలు చేసిన ఎన్ఆర్ఐ కట్టా శ్రీనివాస్



**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్**శంకర్ పల్లి మండలం చెందిప్ప గ్రామంలో వెలసిన మరకత శివలింగానికి శుక్రవారం అమెరికాలో స్థిరపడ్డ ఎన్ఆర్ఐ కట్టా శ్రీనివాస్ మరకత శివలింగానికి అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరకత శివాలయ ప్రచార కమిటీ చైర్మన్ దయాకర్ రాజు ఆహ్వానం మేరకు ఈరోజు ఈ మరకత శివలింగాన్ని దర్శించుకోవడం జరిగిందని చెప్పారు. ఆహ్లాదకరమైన వాతావరణం లో పచ్చని పొలాల మధ్య మరకత శివలింగం ఉండడం సంతోషాన్ని కలిగిస్తున్నదని తెలిపారు. ఆకుపచ్చ శివలింగాన్ని అభిషేకాలు, పూజలు చేయడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ప్రచార కమిటీ చైర్మన్ దయాకర్ రాజు మాట్లాడుతూ కట్టా శ్రీనివాస్ అమెరికాలో 1 0 0 8 కులదేవి, దేవత దేవాలయం నిర్మిస్తున్నారని, వచ్చే సంవత్సరం మార్చి 26వ తేదీన ఈ దేవాలయం నిర్మాణం చేపడుతున్నారని తెలిపారు. కాగా దేవాలయ చైర్మన్ గోపాల్ రెడ్డి కట్ట శ్రీని వాసును శాలువాతో సత్కరించి మరకత శివలింగం చిత్రపటాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి, శతగోపన్, ఆలయ ప్రధాన అర్చకులు సాయి శివ సాయి శివ, దేవాలయ కమిటీ సభ్యులు హనుమంతు పాల్గొన్నారు.

# ఈ కోతుల బెడదను పరిష్కరించండి మహా ప్రభో



**జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్**జిన్నారం,గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంతోపాటు రెండు మండలాల్లోని పలు గ్రామాల్లో కోతుల బెడద ప్రజలకు ఇబ్బందిగా మారింది. కోతుల బెడద తీరేది ఎన్నడని నిట్టూర్పు విడుస్తున్నారు. అడవుల్లో ఉండాల్సిన వానరాలు గ్రామాల్లో స్వైరవిహారం చేస్తున్నాయి. గత కొంతకాలంగా కోతులు ఇళ్లల్లోకి చొరబడి, ఇంట్లోని తినుబండారాలు, వస్తువులను చిందరవందర చేస్తుండటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు బాధిత గ్రామాల ప్రజలు ఆవేదన చెందుతున్నారు. కోతుల దాడిలో పలువురికి గాయాలయ్యాయని వారు వాపోతున్నారు. కోతుల సమస్యను త్వరగా పరిష్కరించి, నివాస ప్రాంతాలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని బాధిత గ్రామాల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే జిఎంఆర్

**- పుట్టినరోజు సందర్భంగా తిరుపతిలో ప్రత్యేక పూజలు**
**- కలియుగ దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శించుకున్న ఎమ్మెల్యే జిఎంఆర్**





పటాన్చెరు, వాస్తవ తెలంగాణ న్యూస్: తన జన్మదినం పురస్కరించుకొని కలియుగదైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఉదయం ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే జిఎంఆర్ కు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు వేదాశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. తన పుట్టినరోజును పురస్కరించుకొని వివిధ మాధ్యమాల ద్వారా శుభాకాంక్షలు తెలియజేసిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు.. నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, ఆర్థిక అభివృద్ధి సాధించాలని వెంకటేశ్వర స్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజల అభిమానం, ఆశీర్వాదం ఎల్లప్పుడూ తనపై ఇలాగే ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

# సిపిఎం చెన్నూరు మండల కార్యదర్శిగా ఎన్నికైన బోడెంకి చందు

**- ఘన సన్మానం చేసిన బీసీ సంఘం నాయకులు**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 19. (వాస్తవ తెలంగాణ న్యూస్) : మంచిర్యాల పట్టణంలోని జన్మభూమి నగర్ లో జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల లక్మీపూర్ గ్రామానికి చెందిన ఓడ బలిజల ముద్దుబిడ్డ బీసీ ఉద్యమకారుడు సిపిఎం పార్టీలో సుదీర్ఘకాలం పనిచేస్తూ, పేద ప్రజల హక్కుల కోసం ప్రతి పేదవారికి భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం అలుపెరుగని పోరాటం చేస్తూన్నారు. పోరాటాల సందర్భంగా ప్రభుత్వాలు పలు అక్రమ కేసులు పెట్టబడడం జరిగింది. సమ సమాజ స్థాపన ధ్యేయంగా పోరు బాటలోనే ప్రయాణం చెయ్యడం జరుగుతుంది. ఈ సమయంలో సిపిఎం పార్టీ చందు కు కీలక బాధ్యతలు చెన్నూర్ మండల కార్యదర్శిగా, సిపిఎం పార్టీ నియమించారు. ఈ సందర్భంగా బోడెంకి చందును ఘనంగా సన్మానించడం అంటే బీసీ సమాజం ఎంతో హర్షం వ్యక్తం చేస్తుంది, అలాగే రాబోయే రోజులలో మరెన్నో పదవులు హాదిరోహించాలని కోరుకుంటూ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని బీసీ సమాజం పక్షాన కోరుకుంటున్నాం. అని బీసీ సంఘం నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత బోడెంకి చందు మాట్లాడుతూ.. నాకు సిపిఎం పార్టీలో కార్యదర్శి బాధ్యతలు వచ్చిన సందర్భంగా బీసీ సంఘం సన్మానం చేయడం, హర్షిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్న 42% రిజర్వేషన్ల సాధనకై నా వంతు బాధ్యతగా పోరాడుతూ, అట్టడుగు వర్గాల అభివృద్ధికి నా వంతు బాధ్యతగా కృషి చేస్తూనే బీసీ సమాజనంత సంఘటితంగా ఉద్యమ కార్య చరణలో భాగస్వాములను చేస్తూ, బీసీ హక్కుల సాధనకై పోరాటాలు, చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్మల శ్రీనివాస్, వాడబలిజ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు, బోడెంకి మహేష్, బీసీ నాయకులు, చలిమల అంజయ్య, గగ్గూరి సత్తయ్య, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ లో ప్రపంచ పర్యావరణ హిత భవనాల వారోత్సవం





పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్, సుస్థిరత, ఆవిష్కరణ, పచ్చని భవిష్యత్తును రూపొందించడంలో వాస్తుశిల్పం పాత్రను జ్ఞప్తిచేసుకోవడంలో భాగంగా 'ప్రపంచ గ్రీన్ బిల్డింగ్ వారోత్సవం-2025'ను నిర్వహించారు. తొలిరోజు, బీఆర్క్ రెండో ఏడాది విద్యార్థులు హైటెక్ సిటీలోని సీఐఐ-ఐజీబీసీ ప్రాంగణాన్ని సందర్శించి, ఇంధన-సమర్థవంతమైన వ్యవస్థలు, పర్యావరణ అనుకూల ప్రణాళికతో సహా స్థిరమైన డిజైన్ యొక్క అనుభవజ్ఞులైన ప్రత్యక్ష ఉదాహరణలను తెలుసుకున్నారు. రెండో రోజు, గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ (ఐజీబీసీ) ఆలోచింపజేసే వెబినార్ నిర్వహించింది. స్థిరత్వం యొక్క ఆర్థిక కోణాలను, పర్యావరణ హిత ఆలోచనలను ఆచరణీయ ప్రాజెక్టులుగా మార్చడానికి స్మార్ట్ పెట్టుబడుల సామర్థ్యాన్ని ఇందులో ప్రముఖంగా ప్రస్తావించారు. ఇక మూడవ రోజు, గీతం ప్రాంగణంలోని వ్యర్థాలను అద్భుతమైన డిజైన్ నమూనాలుగా పునర్నిర్మించడంలో విద్యార్థుల సృజనాత్మకతకు ప్రధాన వేదికగా మారింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రదర్శనలో వ్యర్థాలను వనరుగా ఎలా మార్చవచ్చో తెలియజేయడంతో పాటు స్థిరత్వానికి వినూత్న, ఆచరణాత్మక విధానాలను జోడించారు. స్థిరమైన రేపటి కోసం ప్రపంచ పిలుపునకు అనుగుణంగా, నిర్మిత వాతావరణాన్ని పునరాలోచించడం, పున:రూపకల్పన చేయడం, పునర్నిర్మించడం పట్ల లోతైన అవగాహనను పెంపొందించేలా ఈ వేడుక సాగింది. కాగా, ఈ కార్యక్రమాన్ని హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ స్నేహ ఎస్. రెడ్డి సమన్వయం చేశారు.

# పేదల ఆరోగ్య రక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**- సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన:కాట**





పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:పటాన్చెరు నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ శుక్రవారం తన నివాసంలో 11 మంది లబ్ధిదారులకు రూ. 5,79,500/- విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదల ఆరోగ్య రక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, సీఎం సహాయనిధి నిజమైన వరప్రసాదమని, ప్రతి అర్హుడికి సహాయం అందేలా కృషి చేస్తానని తెలిపారు.

# ఔషధ పరిశోధనలో జంతు ప్రయోగాల పాత్ర

**- గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో విజయవంతంగా ముగిసిన ప్రయోగశాల చిన్న జంతువుల నిర్వహణ పద్ధతుల కార్యశాల**









పటాన్చెరు, వాస్తవ తెలంగాణ న్యూస్: ఔషధ పరిశోధనలో జంతు ప్రయోగాల పాత్ర, వాటిని ఎలా నిర్వహించాలి అనే అంశంపై గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో శుక్రవారం నిర్వహించిన ఒకరోజు కార్యశాల విజయవంతంగా ముగిసింది. ప్రయోగశాల చిన్న జంతువులలో ప్రాథమిక నిర్వహణ పద్ధతులు పేరిట చేపట్టిన వర్క్ షాపులో ముక్కు ద్వారా టీకాలు వేయడం, తుంటి నరం బంధనం, ఔషధ పరిశోధనలో జంతు నమూనాలు, చిన్న జంతువుల నిర్వహణ, లింగ నిర్ధారణ, ఎలుకలు, వాటి అంతర్గత శరీర నిర్మాణ శాస్త్రం వంటి కీలకమైన ప్రయోగాత్మక నైపుణ్యాలను నేర్పించారు. ఐసీఎంఆర్ లోని బయోమెడికల్ పరిశోధన కోసం జాతీయ జంతు వనరుల సౌకర్యం డైరెక్టర్ డాక్టర్ ముఖేష్ కుమార్ గుప్తా ఈ కార్యక్రమ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రయోగశాల పరిశోధన, క్లినికల్ అనువాదం మధ్య కీలకమైన వారధిగా ప్రీ-క్లినికల్ అధ్యయనాల ప్రాముఖ్యతను వివరించారు. పరిశోధనాత్మక కొత్త ఔషధాల కోసం నియంత్రిత జంతు అధ్యయనాలు, జీవశాస్త్రాలకు మార్గాలు, వైద్య పరికరాల కోసం జీవ అనుకూలత అధ్యయనాలు, రక్తస్రావం నిరోధించడం వంటి వాటిపై లోతైన అవగాహన కల్పించారు. ప్రీ-క్లినికల్ పరిశోధన సమయం, ఖర్చుతో కూడుకున్నది అయినప్పటికీ, భద్రత, సమర్థత, విజయాన్ని నిర్ధారించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని గుప్తా చెప్పారు. వైద్య పరిశోధనలో ఆవిష్కర్తలకు మద్దతు ఇచ్చే ఐసీఎంఆర్, సీడీఎస్సీవో, నీతి ఆయోగ్ యొక్క మెడ్ టెక్ మిత్ర గురించి కూడా ఆయన తెలిపారు. ఔషధ పరిశోధనలో జంతు ప్రయోగాల పాత్ర, ప్రీ-క్లినికల్ అధ్యయనాలలో ఎలుకలు, వాటి చారిత్రక, వర్తమాన వినియోగాన్ని గీతం జంతు శాస్త్ర కన్సల్టెంట్ డాక్టర్ నేమాని హరిశంకర్ వివరించారు. జంతువుల నిర్వహణ, గుర్తింపు, ఔషధ నిర్వహణ మార్గాలు, మత్తు ఇవ్వడం వంటి వాటిని హైదరాబాదులోని సీసీఎంబీలో ముఖ్య శాస్త్రవేత్త డాక్టర్ ఎం. జెరాల్డ్ మహేష్ విశదీకరించారు. చివరగా, ప్రయోగశాల జంతువులకు సురక్షితమైన నిర్వహణ పద్ధతులు, జాగ్రత్తలపై ప్రత్యక్ష ప్రదర్శనలు నిర్వహించారు. తొలుత, స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. శివకుమార్ అతిథులను స్వాగతించి, ప్రయోగశాల పద్ధతులపై ఆచరణాత్మక అవగాహన, శిక్షణల ఆవశ్యకతలను వివరించారు. నిర్వాహక కార్యదర్శి డాక్టర్ విన్యాస్ మాయాసా కార్యశాల లక్ష్యాలను వివరించారు. స్వప్నిక, రిధిమ, దర్శినిల సాంప్రదాయ నృత్య ప్రదర్శనలతో పాటు డాక్టర్ శ్రీకాంత్ గటాడి మధుర గానంతో ఈ కార్యశాల ఆరంభమైంది. ఈ కార్యశాలలో గీతంకు చెందిన 300 మంది విద్యార్థులు, అధ్యాపకులతో పాటు హైదరాబాదు చుట్టుపక్కల, నెల్లూరు, ప్రకాశం జిల్లాల నుంచి దాదాపు 40 మంది ఉత్సాహంగా పాల్గొన్నారు.


# వరదలిక్కడ నేతలెక్కడ



హైదరాబాద్ : పంచ పాండవులు ఐదుగురు.. మంచం కోళ్లలెక్క అని మూడు వేళ్లు చూపినట్లుంది! నగరవాసుల వరద కష్టాలు. పేరుకు కేంద్ర సర్కారులో భాగస్వాములైన ముగ్గురు ఎంపీలు అందునా అందులో ఒకరు కేంద్ర మంత్రి. ఇక రాష్ట్ర ప్రభుత్వం నుంచి హైదరాబాద్ నగరానికి ప్రత్యేకంగా ఒక ఇన్‌ఛార్జి మంత్రి. కానీ భారీ వర్షాలకు నగరవాసులు అల్లాడిపోతుంటే మాత్రం కనీసం పలకరింపుకైనా ఎవరూ కనిపించడం లేదు. కనీసం తాము ప్రాతినిధ్యం వహించే ప్రాంతాల్లోనైనా వరద కష్టాలను పట్టించుకోవడంలేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధానంగా రెండు రోజుల కిందట కురిసిన భారీ వర్షంతో గురువారం కూడా అనేక ప్రాంతాల్లో జనం వరద నీటితో నరకయాతన అనుభవించారు. కానీ ముగ్గురు ఎంపీల్లో ఒక్కరు కూడా బాధితుల వైపు కన్నెత్తి చూడలేదు. ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం సాయంత్రం ఒక ప్రకటనతో సరిపెట్టుకున్నారు. రికార్డు స్థాయి వానలతో రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి, మల్కాజిగిరి, సికింద్రాబాద్, హైదరాబాద్ పరిధిలో పలు ప్రాంతాలు నీట మునిగిపోతే కనీసం పట్టించుకున్న పాపాన పోలేదు స్థానిక నేతలు. ముఖ్యంగా స్థానిక నేతలతోపాటు, కాంగ్రెస్ జిల్లా ఇంఛార్జి మంత్రులు కూడా వరద ప్రభావితాల్లో పర్యటించలేదు. కానీ పార్టీపరమైన కార్యక్రమాల్లో నిత్యం బిజీగా ఉండే హైదరాబాద్ జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల హడావుడిలో గడిపారు. బుధవారం రాత్రి 8గంటలకు మొదలైన గురువారం సృష్టించిన వరద బీభత్సం సృష్టిస్తే.. జిల్లా మంత్రులు, స్థానిక లోక్‌సభ ఎంపీలు కూడా ఎవరి కార్యక్రమాల్లో వారు బిజీగా ఉన్నారు. కనీసం లోతట్టు ప్రాంతాలను పర్యటించకున్నా.. నలుగురు మృత్యువాత పడితే ఏమాత్రం పట్టించుకున్నవారే లేకుండాపోయారు.

# స్పీకర్ నోటీసులు ఎమ్మెల్యే కడియం రియాక్షన్

**వరంగల్, సెప్టెంబర్ 19:** ఎమ్మెల్యేగా గెలిపిస్తే.. అభివృద్ధి చేస్తానని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు తాను మాట ఇచ్చానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి వెల్లడించారు. తనను ప్రజలు నమ్మి ఎమ్మెల్యేగా గెలిపించారని ఆయన పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమితో ఈ నియోజక వర్గానికి అన్యాయం జరుగుతుందని తాను భావించానని తెలిపారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్‌తో కలిసి పని చేస్తేనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని అనుకున్నానని చెప్పారు.దాంతో ఏడాదిన్నరగా కాంగ్రెస్ పార్టీతో కలిసి తాను పని చేస్తున్నానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు. దేవాదుల కాల్వలు బాగు చేయాలని సీఎం రేవంత్‌ను కోరానన్నారు. అలాగే స్టేషన్ ఘన్‌పూర్ అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి అండగా ఉన్నారని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి నిధులు సైతం అందించారని చెప్పారు.పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలకు



తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శుక్రవారం నోటీసులు

జారీ చేశారు. ఈ నేపథ్యంలో స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వరంగల్‌లో పైవిధంగా స్పందించారు.పోస్ట్ కార్డుల ఉద్యమం.ఇక బీఆర్ఎస్ నుంచి గెలిచి.. కాంగ్రెస్ పార్టీలో చేరిన కడియం శ్రీహరి రాజీనామా చేయాలంటూ నియోజకవర్గం వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు పోస్ట్ కార్డు ఉద్యమాన్ని ప్రారంభించాయి. ఆ క్రమంలో నియోజకవర్గంలోని ఓటర్లు.. కడియం శ్రీహరి రాజీనామా చేయాలంటూ పోస్టు కార్డుల ద్వారా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తున్నారు. మరోవైపు.. నియోజకవర్గంలో ఎక్కడా యూరియా దొరకడం లేదని రైతులు వాపోతున్నారు. ఈ నేపథ్యంలో రాజీనామా చేయాలంటూ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని రైతులు సైతం డిమాండ్ చేస్తున్నారు.

# హైదరాబాద్‌లో దారుణం కూరగాయల కత్తితో భర్తను పొడిచి చంపిన భార్య

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగర శివార్లలోని కోకాపేట్‌లో దారుణం జరిగింది. కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ మహిళ తన భర్త కూరగాయల కత్తితో విచక్షణారహితంగా పొడిచి చంపింది.వివరాల్లోకి వెళ్తే.. అసోంకు చెందిన కృష్ణజ్యోతి బోరా, భారకా బోరా అనే దంపతులు నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలోని కోకాపేట్‌లో నివాసం ఉంటున్నారు. దంపతులిద్దరూ కూడా




దినసరి కూలీలు. అయితే గత కొంతకాలం నుంచి భార్యాభర్తల మధ్య స్వల్ప వివాదాలు చోటు చేసుకుంటూనే ఉన్నాయి.గురువారం రాత్రి కూడా దంపతుల మధ్య వివాదం చోటు చేసుకుంది. దీంతో తీవ్ర ఆగ్రహావేశాలకు లోనైన భార్య.. తన భర్తను మట్టుబెట్టాలని డిసైడ్ అయింది. ఈ క్రమంలో ఇంట్లో ఉన్న కూరగాయలు కట్ చేసే కత్తితో భర్తపై విచక్షణారహితంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది.తీవ్ర రక్తస్రావంతో బాధపడుతున్న బాధితుడు గట్టిగా కేకలు వేశాడు. స్థానికులు ఆ ఇంటి వద్దరకు చేరుకుని, రక్తపు మడుగులో పడి ఉన్న అతన్ని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బాధితుడు ప్రాణాలు కోల్పోయాడు. నార్సింగి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతుడి భార్యను పోలీసులు అరెస్టు చేశారు.

# జూబ్లీహిల్స్ బై ఎలక్షన్స్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి ఫిక్స్

**హైదరాబాద్, సెప్టెంబర్ 19:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సమయం ఆసన్నమవుతుండటంతో ప్రధాన పార్టీలు తమ అభ్యర్థుల ఎంపిక విషయంలో దూకుడు ప్రదర్శిస్తున్నాయి. తాజాగా బీఆర్ఎస్ పార్టీ తమ అభ్యర్థిని ప్రకటించింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో తమ పార్టీ నుంచి మాగంటి సునీత పోటీ చేయనున్నట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతను గెలిపించుకునే బాధ్యతను ప్రతి ఒక్క బీఆర్ఎస్ కార్యకర్త తీసుకోవాలని కేటీఆర్ పిలుపునిచ్చారు దివంగత మాగంటి గోపీనాథ్ సేవల్ని కొనసాగించడానికి సునీత ముందుకొచ్చారని కేటీఆర్ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఓటర్లు కూడా సునీతను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.శుక్రవారం నాడు జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎర్రగడ్డ డివిజన్ క్యాడర్‌తో కేటీఆర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసంగించిన కేటీఆర్.. కాంగ్రెస్, బీజేపీల జాయింట్ వెంచర్ రేవంత్ రెడ్డి సర్కార్ అని ఘాటైన వ్యాఖ్యలు చేశారు. వక్ఫ్ సవరణలను దేశంలోనే తొలిసారిగా రేవంత్ ప్రభుత్వం అమలుచేసిందన్నారు. చరిత్రలో తొలిసారి ముస్లిం మంత్రి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లేకుండానే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారన్నారు. రాష్ట్రమంతా ఒక తీరుగా ప్రజలు తీర్పునిస్తే హైదరాబాద్‌లో మాత్రం బీఆర్ఎస్‌ను ప్రజలు




గుండెల్లో పెట్టుకున్నారని చెప్పారు. ప్రత్యర్థులు ఎంత దుష్ప్రచారం చేసినా జూబ్లీహిల్స్‌లో మూడోసారి మాగంటి గోపీనాథ్‌ను గెలిపించారన్నారు. మాగంటి గోపీనాథ్ సేవల్ని కొనసాగిస్తామని ఆయన సతీమణి సునీత మీ ముందుకు వచ్చిందని.. అందరూ ఆమెను ఆశీర్వదించాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.కేటీఆర్ కామెంట్స్..'చదువుకునే ఆడపిల్లలకి స్కూటీలు ఇస్తామన్నారు. స్కూటీలు లేవు కానీ కాంగ్రెస్ నేతల లూటీ మాత్రం ఆగడం లేదు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇండ్లు కూలగొట్టడమే. హైదరాబాద్‌లోని బస్తీ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడ తమ ఇంటిని కూలగొడుతుందో అని భయంతో బతుకుతున్నారు. కేసీఆర్ అధికారంలో ఉన్న పదేళ్ల ఏ రోజూ పేదోడి ఇంటిని కూలగొట్టలేదు. హైదరాబాద్‌లో ప్రభుత్వ స్థలాల్లో ఉన్న లక్ష మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చాం. లక్ష మందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చాం. పక్క బస్తీలోకి వచ్చిన బుల్డోజర్ కచ్చితంగా రేపు మీ ఇంటి ముందు కూడా వస్తుంది. ముఖ్యమంత్రి అన్న తిరుపతి రెడ్డి దుర్గం చెరువుల ఇల్లు కడితే హైడ్రా బుల్డోజర్ పోదు. కొడంగల్‌లో రేవంత్ రెడ్డి సొంత ఇల్లు రెడ్డి కుంటలో ఉన్నది. కాంగ్రెస్‌కు పొరపాటున ఓటేస్తే మీ వేలుతో మీ కంటినే పొడుచుకున్నట్టే. వంద రోజుల్లో అన్ని హామీలను అమలు చేస్తామని కాంగ్రెస్ దారుణంగా తెలంగాణ ప్రజలను మోసం చేసింది. కేసులకు భయపడితే లీడర్లు కాలేరు న్యాయం కోసం ధర్మం కోసం కొట్లాడాలి. మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతను గెలిపించుకునే బాధ్యత బీఆర్ఎస్ కార్యకర్తలు అందరి మీద ఉంది. అమీర్ అలీ, అజారుద్దీన్‌లకు టికెట్లు ఇవ్వకుండా కాంగ్రెస్ మోసం చేసింది. మోడీ దగ్గర స్కూల్‌కు, చంద్రబాబు దగ్గర కాలేజీకి వెళ్లి, రాహుల్ గాంధీ దగ్గర ఉద్యోగం చేస్తున్నానని అని రేవంత్ చెప్పుకుంటున్నాడు. కేసీఆర్ దగ్గర హైస్కూల్ చదువుతుంటే ఫెయిల్ అయిండని పార్టీ నుంచి వెళ్లగొట్టారు.' అంటూ కేటీఆర్ అన్నారు.

# తెలంగాణలో ఒక ట్రంప్

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19:** బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌పై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి పరోక్ష వ్యాఖ్యలు చేశారు. పరిపాలన చేయాలంటే పొలిటికల్ విల్ చాలా అవసరమన్నారు. తెలంగాణలో సైతం ఒక ట్రంప్ ఉండే వారని ఆయన వ్యంగ్యంగా అన్నారు. ఆ తెలంగాణ ట్రంప్‌ను ప్రజలు పక్కన పడేశారంటూ ఎద్దేవా చేశారు. ఇష్టారాజ్యంగా పరిపాలన చేసే వారు ఎవరైనా ట్రంప్ అవుతారంటూ సీఎం రేవంత్ రెడ్డి




వ్యాఖ్యానించారు.ఢిల్లీ పర్యటనలో భాగంగా శుక్రవారం పబ్లిక్ అఫైర్స్ ఫోరం ఆఫ్ ఇండియా సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ట్రంప్ లాంటి వ్యక్తుల ఆటలు చాలా రోజులు కొనసాగవని జోస్యం చెప్పారు. రాత్రి కలలో అనుకున్నది ట్రంప్ పగలు అమలు చేస్తున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. డొనాల్డ్ ట్రంప్ ఒక రోజు ప్రధాని మోదీని.. తన మిత్రుడని పేర్కొంటారన్నారు. ఆ వెంటనే భారత్‌పై 50 శాతం టారిఫ్‌లు విధిస్తారంటూ ట్రంప్ వ్యవహార శైలిని ఈ సందర్భంగా సీఎం రేవంత్ ఎండగట్టారు. భారతీయులకు వీసాలు ఇవ్వకపోతే అమెరికాకే నష్టమని పేర్కొన్నారు.

# నిరుద్యోగుల చేతిలో కాంగ్రెస్‌కు పరాభవం తప్పదు

**హైదరాబాద్ :** రాష్ట్రంలోని నిరుద్యోగుల చేతితో కాంగ్రెస్ ప్రభుత్వానికి పరాభవం తప్పదని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు. ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న అశోక్ సర్‌ను వనస్థలిపురం ఏరియాలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పరామర్శించారు.ఈ సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. ఇప్పుడే వనస్థలిపురం ఏరియా హాస్పిటల్‌లో ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న అశోక్ సర్‌ని పరామర్శించి వచ్చాను. ఆయన గత ఐదు రోజులుగా దీక్ష చేస్తున్నా ప్రభుత్వంలో ఏమాత్రం చలనం లేదు. ఆయన ఆరోగ్యం రోజురోజుకూ క్షీణిస్తున్నది. ఆయన డిమాండ్లు అసాధ్యమైనవి కానే కావు అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు.కాంగ్రెస్ హామీ ఇచ్చిన



రెండు లక్షల ఉద్యోగాలలో కనీసం ఈ దసరాకు 50,000 ఉద్యోగాల నోటిఫికేషన్లు ఇవ్వమని కోరుతున్నాడు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఆయనకేమైనా ఫరవాలేదు తన పంతం నెగ్గాలి అన్న ధోరణిలో కొనసాగుతోంది. అశోక్ సర్‌ను గాంధీ హాస్పిటల్‌కు కాకుండా ఐసీయూ లేని వనస్థలిపురం ఏరియా ఆసుపత్రికి బలవంతంగా తరలించడంలోనే ఈ కుట్ర అర్థం అవుతుంది. నిరుద్యోగుల చేతిలో కాంగ్రెస్‌కు పరాభవం తప్పదు అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. చివరకు ఆయన జై తెలంగాణ అని నినదించారు.

# సిరిసిల్ల కలెక్టర్‌పై ప్రభుత్వం సీరియస్

**సిరిసిల్ల:** సిరిసిల్లజిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు తాజాగా భారీ షాక్ తగిలింది. ఆయనకు నోటీసులు జారీ చేశారు. ప్రోటోకాల్ ఉల్లంఘించారనే ఆరోపణలో నేపథ్యంలో కలెక్టర్‌కు నోటీసులు జారీ చేయడం తాజాగా సంచలనంగా మారింది. అసలేం జరిగిందంటే.. రెండు రోజుల క్రితం అనగా సెప్టెంబర్ 17న ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రొటోకాల్ ఉల్లంఘించారనే ఆరోపణలు వచ్చాయి. ఈక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన



కార్యదర్శి.. కె.రామకృష్ణారావు సందీప్ కుమార్ ఝాకు సంజాయిషీ నోటీసులు జారీ చేశారు.ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా అధికారికంగా నిర్వహించిన ప్రొటోకాల్ కార్యక్రమంలో సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా నిబంధనలు పాటించలేదని ఆరోపిస్తూ.. ఆయన తీరును పలువురు తప్పుపట్టారు. దీనిపై సెప్టెంబర్ 22, సోమవారం మధ్యాహ్నం 3 గంటల లోపు సంజాయిషీ ఇవ్వాలని సీఎస్.. కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకి ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్ ఇచ్చే వివరణను పరిశీలించిన తర్వాత ఆయనపై తదుపరి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది.కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రొటోకాల్ నిబంధనలు ఉల్లంఘించడం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఆగ్రహంగా ఉంది. అందుకే ఆయనపై చర్యలకు సిద్ధమైంది. అసలేం జరిగిందంటే.. సెప్టెంబర్ 17న ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఉదయం 9.55 గంటలకే జిల్లా కేంద్రంలోని జిల్లా పరేడ్ గ్రౌండ్‌కు వచ్చి జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనాల్సి ఉంది.ఆ తర్వాత కలెక్టర్ ముఖ్య అతిథిని ఆహ్వానించాలి. ఇక ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా విప్ ఆది శ్రీనివాస్ కలెక్టర్ కన్నా ముందే పరేడ్ గ్రౌండ్‌కు వచ్చారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కోసం ఎదురు చూశారు. అయితే 10 గంటలు దాటినా కలెక్టర్ రాలేదు. దీంతో శ్రీనివాస్ కలెక్టర్ లేకుండానే జెండా ఆవిష్కరణ చేశారు. పైగా ఈ కార్యక్రమం కోసం కలెక్టర్ సందీప్ ఝా.. అధికారులు, ఇతర సిబ్బందిని సమీకరించలేదు. అలానే ముఖ్య అతిథికి సందేశం అవసరం లేదని కలెక్టర్ చెప్పడంతో.. ఏదో తూతూమంత్రంగా కార్యక్రమాన్ని ముగించారు.

# ఆర్టీసీ బస్సుల్లో టికెట్ల చార్జీలు 50శాతం పెంపు

**హైదారబాద్, సెప్టెంబర్ 19:** పండగుల నేపథ్యంలో బస్సు టికెట్ చార్జీలను పెంచినట్లు జరుగుతున్న ప్రచారాన్ని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం ఖండించింది. టికెట్ చార్జీలు పెరిగాయనే ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదని స్పష్టం చేసింది. ప్రధాన పండుగల సమయాల్లో నడిచే స్పెషల్ బస్సుల్లో మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 16 ప్రకారం తిరుగు ప్రయాణంలో ఖాళీగా వచ్చే సర్వీసులకు అయ్యే కనీస డీజిల్ ఖర్చుల మేరకు టికెట్ ధరలను సంస్థ సవరిస్తుందని పేర్కొంది. స్పెషల్ బస్సుల్లో మాత్రమే సాధారణ చార్జీలో 50 శాతం వరకు సవరణ అమల్లో ఉంటుందని వివరించింది. టీజీఎస్ఆర్టీసీలో 2003 నుంచి ఈ పద్ధతి ఆనవాయితీగా వస్తోందని క్లారిటీ ఇచ్చింది. కానీ ఇప్పుడే స్పెషల్ బస్సుల్లో కొత్తగా చార్జీలను సవరణ చేస్తున్నట్లు కొందరు దుష్ప్రచారం చేయడం మానుకోవాలని హితవు పలికింది.ప్రధాన పండుగలైన సంక్రాంతి, దసరా, రాఖీ పౌర్ణమి, వినాయక చవితి, ఉగాది తదితర సమయాల్లో హైదరాబాద్ నుంచి ప్రయాణికులు ఎక్కువగా సొంతూళ్లకు వెళ్తుంటారు. ఈ సందర్భాల్లో ప్రజలకు రవాణా పరంగా ఇబ్బందులు తలెత్తకుండా వారిని క్షేమంగా






గమ్యస్థానాలకు చేరవేసేందుకు స్పెషల్ సర్వీసులను టీజీఎస్ ఆర్టీసీ యాజమాన్యం నడుపుతుంది. రద్దీ మేరకు హైదరాబాద్ సిటీ బస్సులను కూడా జిల్లాలకు తిప్పుతుంది. తిరుగు ప్రయాణంలో ప్రయాణికుల రద్దీ ఉండకపోవడంతో ఖాళీగా ఆ బస్సులు వెళ్తుంటాయి. ఆ స్పెషల్ బస్సులకు అయ్యే కనీస డీజిల్ ఖర్చుల మేరకు టికెట్ ధరను సవరించుకోవాలని 2003లో జీవో నంబర్ 16ను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. పండుగల సమయాల్లో నడిచే స్పెషల్ బస్సుల్లో మాత్రమే 50 శాతం వరకు టికెట్ ధరను సవరించుకునే వెసులుబాటును సంస్థకు ఇచ్చింది. టీజీఎస్ఆర్టీసీలో ప్రస్తుతం 10 వేల వరకు బస్సులు సేవలందిస్తున్నాయి. పండుగ సమయాల్లో రద్దీకి అనుగుణంగా ప్రతి రోజు సగటున 500 నుంచి 1000 వరకు స్పెషల్ బస్సులను మాత్రమే సంస్థ నడుపుతుంది. ఆ స్పెషల్ బస్సుల్లో మాత్రమే జీవో ప్రకారం చార్జీల సవరణ ఉంటుంది. మిగతా రెగ్యులర్ సర్వీసుల చార్జీల్లో ఎలాంటి మార్పు ఉండదు. బతుకమ్మ, దసరా పండుగల నేపథ్యంలో ఇప్పుడు కూడా స్పెషల్ బస్సులను సంస్థ నడుపుతోంది. రద్దీ ఎక్కువగా ఉండే ఈ నెల 20తో పాటు 27 నుంచి 30 తేదీవరకు వరకు, అలాగే అక్టోబర్ 1, 5, 6 వ తేదీల్లో నడిచే స్పెషల్ బస్సుల్లోనే చార్జీల సవరణను సంస్థ చేయనుంది. ఆయా రోజుల్లో తిరిగే రెగ్యూలర్ సర్వీసుల చార్జీల్లో ఎలాంటి మార్పు చేయలేదు. పండుగల సమయాల్లో నడిచే అన్ని బస్సుల్లోనూ చార్జీలను సవరించారని కొందరు ఉద్దేశపూర్వకంగా ప్రచారం చేస్తున్నారు. ఈ ప్రచారంలో ఏమాత్రం నిజం లేదని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం స్పష్టం చేసింది.

# ఒకేరోజు 404 కేసులు ఎలా విచారిస్తారు

**హైదరాబాద్ :** కేసులను త్వరగా పరిష్కరించాలన్న ఉద్దేశం మంచిదే అయినా ఒకరోజు 404 కేసులను ఎలా విచారిస్తారని సమాచార కమిషన్?ను గురువారం హైకోర్టు నిలదీసింది. 404 అప్పీళ్లకు సంబంధించిన ఫైళ్లతో పిటిషనర్? ఎలా రాగలరని ప్రశ్నించింది. కేసుల నంబర్లు లేకుండా విచారణకు హాజరు కావాలంటూ ఇచ్చిన నోటీసు చెల్లదని పేర్కొంది. సమాచారం హక్కు



చట్టం కింద కోరిన సమాచారానికి సంబంధించి స.హ. కార్యకర్త వి.శ్యామ్ కమిషన్ ముందు 404 అప్పీళ్లు దాఖలు చేశారు. వీటన్నింటిపై విచారణకు వివరాలతో ఈ నెల 18న హాజరు కావాలని శ్యామ్ గురువారం లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేయగా, జస్టిస్ టి.మాధవీ దేవి విచారించారు.హైకోర్టు ఆదేశాలు జారీ చేయడంతో : ప్రభుత్వ న్యాయవాది వాదనలు వినిపిస్తూ సమాచార కమిషన్ చీఫ్ కమిషనర్ పోస్టు ఏడాదిన్నర పాటు ఖాళీ ఉండటంతో 17 వేలకు పైగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. పిటిషనర్ 404 అప్పీళ్లు దాఖలు చేయగా, మరో ఇద్దరు 980, 832 చొప్పున దాఖలు చేశారన్నారు. వీటిలో కొన్నింటిని గడువులోగా పరిష్కరించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసిందని, అందులో భాగంగానే పిటిషనర్‌కు నోటీసు జారీ చేశారని తెలిపారు. వాదనలు విన్న న్యాయమూర్తి ఒకేరోజు 404 కేసులపై విచారణ ఎలా సాధ్యమని ప్రశ్నించారు. ఈ నెల 11న ఇచ్చిన నోటీసును రద్దు మూసివేసింది.ముగ్గురు వ్యక్తులు 2,500 దరఖాస్తులు : స.హ.చట్టం కింద సమాచారం కోసం ముగ్గురు అర్జీదారులు అప్పిలేట్ అథారిటీకి వందల కొద్దీ దరఖాస్తులు సమర్పించారు. పురపాలక, ఆర్థిక, రెవెన్యూ శాఖల్లో వేసినట్లు రాష్ట్ర సమాచార కమిషన్ గుర్తించింది. స.హ.చట్టం కింద సరైన సమాచారం రాకుంటే అప్పిలేట్ అథారిటీకి దరఖాస్తు చేయొచ్చు. ఈ మేరకు ముగ్గురు వ్యక్తులు వేర్వేరు జిల్లాల్లోని పలు విభాగాల పరిధిలో దాదాపు 2,500 దరఖాస్తులు చేశారు.గురువారం ఇక్కడ ఆర్టీఐ కార్యాలయంలో ప్రధాన సమాచార కమిషన్ నేతృత్వంలోని ఐదుగురు కమిషనర్ల ఆధ్వర్యంలోని పూర్తిస్థాయి బెంచ్ వీటిపై విచారించింది.2023 చివరి వరకు శ్రీనివాస్ రెడ్డి ఆర్థికశాఖ బడ్జెట్, ఖర్చుల వివరాలపై సమాచారం తీసుకున్నట్లు ఒక ప్రకటనలో తెలిపింది. మరో దరఖాస్తుదారుడు వడ్డే శ్యామ్ పురపాలక శాఖ చార్మినార్ జోన్ పరిధిలో ఎన్ని భవనాలకు నిర్మాణ అనుమతులిచ్చారు? ఎందరికి నివాస యోగ్యతపత్రాలు మంజూరు చేశారన్న విషయాలపై సమాచారం కోరినట్లు వివరించింది.

# జూబ్లీహిల్స్ జైత్రయాత్రతో కాంగ్రెస్‌కు సురుకు పెట్టాలి

**హైదరాబాద్ :** 420 హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి జూబ్లీహిల్స్ జైత్రయాత్రతో ప్రజలు సురుకు పెట్టాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. పొరపాటున మళ్లీ కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపిస్తే సంక్షేమ పథకాలు అమలు కావని కేటీఆర్ హెచ్చరించారు. తెలంగాణ భవన్‌లో జరిగిన జూబ్లీహిల్స్ ఎర్రగడ్డ డివిజన్ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.రేపటి తెలంగాణ భవిష్యత్తును జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక డిసైడ్ చేస్తుందన్నారు కేటీఆర్. అరచేతిలో వైకుంఠం చూపించి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి జూబ్లీహిల్స్‌లో గులాబీ జైత్రయాత్రతోనే సురుకుపెట్టాలన్నారు. పొరపాటున కాంగ్రెస్‌ను గెలిపిస్తే సంక్షేమ పథకాలను అమలు చేయాల్సిన అవసరం తమకు లేదని ఆ పార్టీ నాయకులు భావిస్తారని చెప్పారు. కారు కావాలో కాంగ్రెస్, బీజేపీ బేకార్ గాల్లు కావాలో ప్రజలే తేల్చుకోవాలన్నారు.తెలంగాణ రక్షగా, గొంతుగా ఉన్న కేసీఆర్‌ను లేకుండా చేయాలన్నదే బిజెపి, కాంగ్రెస్ ఉమ్మడి లక్ష్యం అన్నారు. బీఆర్ఎస్ పార్టీని ఖతం చేస్తే కాంగ్రెస్‌ను ఈజీగా ఫుట్ బాల్ ఆడుకోవచ్చని బీజేపీ భావిస్తుందన్నారు. రేవంత్ ప్రభుత్వం చేసిన మోసంతో రాష్ట్రంలో ఏ ఒక్క ఆడబిడ్డ సంతోషంగా లేదన్న కేటీఆర్, గీతక్క ,సీతక్క ,సురేఖ అక్క లు మాత్రమే సంతోషంగా ఉన్నారని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ బిజెపిల జాయింట్ వెంచర్ రేవంత్ ప్రభుత్వం



అని కేటీఆర్ విమర్శించారు. రాహుల్ గాంధీ ఓట్ చోర్ అంటున్న మోడీని, మోసగాడనే అదానీని రేవంత్ వెనుకేసుకొస్తున్నాడని చెప్పారు. రాహుల్ బేకార్ అన్న గుజరాత్ మోడల్ ను ప్రశంసించిన రేవంత్, వేటకుక్క అన్న సిబిఐని కేసీఆర్ మీదకే ప్రయోగించాడని తెలిపారు.మరి 5 అడుగుల భూసేకరణకే అంత ఖర్చయితే, 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 సబ్ స్టేషన్లు, 21 పంపింగ్ స్టేషన్లు, 203 కిలోమీటర్ల టన్నెల్స్, 1700 కిలోమీటర్ల కాలువలు.. 40 లక్షల ఎకరాలకు నీళ్లిచ్చే కాళేశ్వరం ప్రాజెక్టుకు 93 వేల కోట్ల ఖర్చు చేయడంలో తప్పేం ఉందన్నారు. సమైక్య రాష్ట్రంలో ఆరు దశాబ్దాల పాటు జరిగిన అన్యాయాన్ని సరిచేసిన కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ జీవధార అని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ కు కల్పతరువు, కామధేనువు లాంటి కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి జరిగిందని కాంగ్రెస్ నేతలు చేసింది చిల్లర,డొల్ల, దుర్మార్గ ప్రచారమే అన్న సత్యాన్ని తెలంగాణ ప్రజలు ఇప్పటికైనా తెలుసుకోవాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. దేశంలోని ముస్లింల మనోభావాలకు వ్యతిరేకంగా మోడీ ప్రభుత్వం చేసిన వక్ఫ్ సవరణలకు వ్యతిరేకంగా రాజ్యసభలో బీఆర్ఎస్ ఓటు వేసిందన్నారు. మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణలను దేశంలో అందరి కంటే ముందు రేవంత్ ప్రభుత్వమే అమలు చేసిందని గుర్తుచేశారు. ఇలా ఎందుకు చేశారో చెప్పాలని ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ మంత్రులు, నేతలను ముస్లీంలు నిలదీయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. చరిత్రలో తొలిసారి ముస్లీం మంత్రి లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని కేటీఆర్ పేర్కొన్నారు.

# సేమ్ డేట్, సేమ్ ఫార్మాట్ 18 ఏళ్ల గురువు రికార్డ్ బ్రేక్ చేయనున్న శిష్యుడు

సేమ్ ఫార్మాట్.. సేమ్ డేట్.. 18 ఏళ్ల రికార్డ్ బ్రేక్..



ఇది ఒకే తేదీ, ఒకే ఫార్మాట్. ఈ క్రమంలో శిష్యుడు కూడా 18 సంవత్సరాల క్రితం చరిత్ర సృష్టించిన డేట్‌పైనే మరోసారి కన్నేశాడు. సెప్టెంబర్ 19, 2007న, యువరాజ్ సింగ్ స్టువర్ట్ బ్రాడ్ ఆరు బంతుల్లో ఆరు సిక్సర్లు కొట్టడం ద్వారా టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లో ఈ ఘనత సాధించిన ప్రపంచంలోనే మొట్టమొదటి బ్యాట్స్‌మన్ అయ్యాడు. ఇప్పుడు యువరాజ్ సింగ్ నుంచి క్రికెట్ ప్రాథమికాలను నేర్చుకున్న వ్యక్తి వంతు వచ్చింది. ఒక అవకాశం, ఒక సంప్రదాయం ఉంది. కాబట్టి, దీనిని ఎందుకు సద్వినియోగం చేసుకోకూడదు? ఇది ప్రస్తుతం ఎడమచేతి వాటం విస్ఫోటక భారత ఓపెనర్ అభిషేక్ శర్మ మనస్సులో జరుగుతూ ఉండాలి. అతను సెప్టెంబర్ 19తో ముడిపడి ఉన్న 18 ఏళ్ల జ్ఞాపకాలను తిరిగి పొందాలనుకుంటున్నాడు, కానీ అలా చేయడం ద్వారా, అతను తన గురువు యువరాజ్ సింగ్‌కు బహుమతి ఇవ్వాలని కూడా ఆలోచిస్తుండవచ్చు.అభిషేక్ శర్మకి ధైర్యం ఉంది..!అభిషేక్ శర్మ సామర్థ్యాల గురించి ఇప్పుడు ప్రపంచం తెలుసుకుంది. ఆరు బంతుల్లో ఆరు సిక్సర్లు కొట్టగల సామర్థ్యం అతనికి ఉంది. ఒమన్ జట్టు ముందున్నప్పుడు, అవకాశాలు మరింత పెరుగుతాయి. కాబట్టి, ఏ శిష్యుడు తన గురువు కోసం అలాంటి అవకాశాన్ని ఉపయోగించుకోవడానికి ఇష్టపడడు? అభిషేక్ శర్మ ప్రస్తుత ఫామ్‌ను చూస్తే, ఏదీ అసాధ్యం కాదని మాత్రమే చెప్పవచ్చు.గత రెండు మ్యాచ్‌ల్లో బలమైన బ్యాటింగ్..2025 టీ20 ఆసియా కప్‌లో ఇప్పటివరకు జరిగిన రెండు మ్యాచ్‌లలో, అభిషేక్ శర్మ 210.34 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేశాడు. ఈ డేంజరస్ శైలితో ఆడుతున్న అతను కేవలం 29 బంతుల్లో ఐదు సిక్సర్లతో సహా 61 పరుగులు చేశాడు. రెండు మ్యాచ్‌లలో అతని బ్యాటింగ్‌లో విశేషం ఏంటంటే.. అతను బౌండరీలతోనే షురూ చేస్తున్నాడు. అతని తుఫాన్ ఇన్నింగ్స్ రెండు మ్యాచ్‌లలో పవర్‌ప్లేలలో భారతదేశానికి అవసరమైన ఆరంభాన్ని అందించడంలో సహాయపడింది.

# అదానీకి సెబీ క్లీన్‌చిట్ హిండెన్‌బర్గ్ ఆరోపణల్లో నిజం లేదని స్పష్టీకరణ



అమెరికా షార్ట్-సెల్లర్ హిండెన్‌బర్గ్ రిసెర్చ్.. అదానీ గ్రూప్, దాని అధినేత గౌతమ్ అదానీపై చేసిన సంచలన ఆరోపణల్ని భారతీయ క్యాపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీ తోసిపుచ్చింది. ఈ వ్యవహారంలో గౌతమ్ అదానీగానీ, ఆయన గ్రూప్ సంస్థలుగానీ ఎలాంటి అవకతవకలకు పాల్పడలేదని, అందు కు తగ్గ ఆధారాలేవీ లేవంటూ గురువారం క్లీన్‌చిట్ ఇచ్చింది. ఈ మేరకు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) సవివరంగా రెండు వేర్వేరు ఆదేశాలను జారీ చేసింది.ఉల్లంఘనలు జరగలేదు'అదానీ గ్రూప్, గౌతమ్ అదానీలు ఇన్‌సైడర్ ట్రేడింగ్, మార్కెట్ మ్యానిపులేషన్, పబ్లిక్ షేర్‌హోల్డింగ్ నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడ్డారంటూ హిండెన్‌బర్గ్ చేసిన ఆరోపణలు మా సమగ్ర దర్యాప్తులో నిజం కాదని తేలింది' అంటూ సెబీ స్పష్టం చేసింది. కాగా, 2023 జనవరిలో అదానీ గ్రూప్‌నకు వ్యతిరేకంగా హిండెన్‌బర్గ్ ఓ సంచలన నివేదికను విడుదల చేసిన విషయం తెలిసిందే. స్టాక్ మార్కెట్లలో నమోదైన అదానీ పవర్ లిమిటెడ్, అదానీ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్‌లకు వివిధ అదానీ గ్రూప్ సంస్థలకు మధ్య నిధుల వివిధ అదానీ గ్రూప్ సంస్థలకు మధ్య నిధుల బదిలీకి అడికార్ప్ ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్, మైల్‌స్టోన్ ట్రేడ్‌లింక్స్ ప్రైవేట్ లిమిటెడ్, రెహ్వార్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్‌లను అక్రమ మార్గాలుగా వినియోగించారని హిండెన్‌బర్గ్ ఆరోపించిన సంగతి విదితమే. అయితే ఈ అంశంలో సెబీ సమాచార వెల్లడి నిబంధనల్ని, మరే ఇతర రెగ్యులేషన్లను మీరినట్టు ఎక్కడా కనిపించలేదని సెబీ బోర్డ్ సభ్యుడు కమలేష్ సీ వర్ష్నే చెప్తున్నారు. మదుపరులను అదానీ గ్రూప్ తప్పుదారి పట్టించిందనడానికీ ఎలాంటి రుజువుల్లేవన్నారు.కాబట్టి ఈ కేసులో అదానీ సంస్థల పైగానీ, వాటిలోని ఉద్యోగులపైగానీ చర్యలు తీసుకోవాల్సిన లేదా జరిమానాలు వేయాల్సిన అవసరం లేదన్న నిర్ణయానికి సెబీ వచ్చినట్టు పేర్కొన్నారు. ఇందులోభాగంగానే అదానీ పోర్ట్స్, అదానీ పవర్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, అడికార్ప్ ఎంటర్‌ప్రైజెస్, మైల్‌స్టోన్ ట్రేడ్‌లింక్స్, రెహ్వార్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, గౌతమ్ అదానీ, ఆయన సోదరుడు రాజేశ్ అదానీ, గ్రూప్ సీఎఫ్‌వో జుగేశిందర్ సింగ్‌లపై వచ్చిన ఆరోపణలపై క్లీన్‌చిట్ ఇస్తున్నట్టు సెబీ ఆర్డర్ తెలిపింది. నిధుల దుర్వినియోగం జరగలేదని, తీసుకున్న రుణాలను వడ్డీతోసహా చెల్లించారన్నది. ఇక ఈ కేసుపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు కూడా గతంలోనే ఓ నిపుణుల కమిటీని వేయగా, సదరు ప్యానెల్ సైతం ఎలాంటి అక్రమాలు జరగలేదన్నది తెలిసిందే. కాగా, హిండెన్‌బర్గ్ రిపోర్టుతో స్టాక్ మార్కెట్లలో లిస్టింగైన అదానీ గ్రూప్ సంస్థల మార్కెట్ విలువ 150 బిలియన్ డాలర్లకుపైగా (సుమారు రూ.14 లక్షల కోట్లు) పడిపోయింది. ఇదిలావుంటే హిండెన్‌బర్గ్ రిసెర్చ్‌ను ఈ ఏడాది జనవరిలో మూసివేస్తున్నట్టు దాని యాజమాన్యం, నిర్వాహకులు ప్రకటించినది విదితమేము మ్మాటికీ నిరాధారమే : అదానీతనపై, తన గ్రూప్ సంస్థలపై హిండెన్‌బర్గ్ రిసెర్చ్ చేసిన ఆరోపణలు ముమ్మాటికీ నిరాధారమైనవేనని, ముందు నుంచీ తాను ఇదే చెప్తున్నానని అదానీ గ్రూప్ అధిపతి గౌతమ్ అదానీ వ్యాఖ్యానించారు. అయినప్పటికీ అసత్య ప్రచారం జరిగిందన్న ఆయన.. దీనివల్ల అమాయక మదుపరులు నష్టపోయారన్నారు. ఈ క్రమంలోనే 'హిండెన్‌బర్గ్ రిసెర్చ్ మోసపూరిత, కల్పిత నివేదిక ఆధారంగా తప్పుడు కథనాలు, వార్తలు రాసినవారంతా జాతికి క్షమాపణ చెప్పాలి' అని 'ఎక్స్' వేదికగా డిమాండ్ చేశారు. అదానీ గ్రూప్ ఎప్పుడూ చేసేదే సెబీ ఇప్పుడు చెప్పిందని హర్షం వ్యక్తం చేశారు. తాము ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదని మరొక్కసారి అదానీ నొక్కిచెప్పారు.

# వీడియో లీక్‌పై ఐసీసీ సీరియస్ పాక్‌పై క్రమశిక్షణ చర్యలు తీసుకునే ఛాన్స్



ఆసియా కప్‌లో నిబంధనలను ఉల్లంఘించారని ఆరోపిస్తూ పాక్ క్రికెట్ బోర్డుకు ఐసీసీ ఈమెయిల్ చేసింది. ఈ ఉల్లంఘనలపై అధికారిక పరిశీలన ప్రారంభమైందని తెలిపింది. అయితే, పాక్‌పై క్రమశిక్షణ చర్యలు తీసుకునే అంశాన్ని కూడా ఐసీసీ పరిశీలిస్తున్నట్టు తెలుస్తోందిఇటీవలి మ్యాచ్‌లో పాక్‌తో భారత క్రీడాకారులు కరచాలనం చేయకపోవడం కాంట్రవర్సీకి దారి తీసిన విషయం తెలిసిందే. ఇందులో రెఫరీ ఆండీ పైక్రాఫ్ట్ తప్పు కూడా ఉందని పాక్ ఆరోపించింది. ఈ నేపథ్యంలో యూఏఈపై విజయం తరువాత పాక్ కెప్టెన్ సల్మాన్ ఆఘా, టీమ్ మేనేజర్ నవీద్ అక్రమ్ చీమా, మ్యాచ్ రెఫరీ ఆండీ పైక్రాఫ్ట్ సమావేశమయ్యారు. ఇందుకు సంబంధించి వీడియోను పీసీబీ ఎక్స్ వేదికగా షేర్ చేసింది. నో హ్యాండ్ షేక్ వివాదంలో రెఫరీ ఆండీ పైక్రాఫ్ట్ తమకు క్షమాపణలు చెప్పినట్టు కూడా వెల్లడించింది. ఇదే ప్రస్తుతం వివాదానికి దారి తీసినట్టు తెలుస్తోందివీడియో వైరల్ కావడంతో ఐసీసీ స్పందించింది. పైక్రాఫ్ట్ తాను తప్పు చేసినందుకు క్షమాపణలు చెప్పలేదని వివరణ ఇచ్చింది. సమాచార మార్పిడిలో లోపంపై మాత్రమే ఆయన స్పందించినట్టు పేర్కొంది. తమ అంతర్గత విచారణలో పైక్రాఫ్ట్ తప్పేమీ లేదన్న విషయం తేలిందని చెప్పింది. అయితే, పైక్రాఫ్ట్ సమావేశం తాలూకు వీడియోను రిలీజ్ చేయడం మాత్రం నిబంధనలను ఉల్లంఘించడమేనని ఐసీసీ భావిస్తోంది. ఈ అంశంపై తన అభ్యంతరాలను వ్యక్తం చేస్తూ పాక్ బోర్డుకు లేఖ రాసింది పాక్‌తో మ్యాచ్ సందర్భంగా భారత క్రీడాకారులు ప్రత్యర్థి టీమ్ జట్టు సభ్యులతో కరచాలనం చేయని విషయం తెలిసిందే. మ్యాచ్ మొదలు చివరి వరకూ అంటీముట్టనట్టుగా వ్యవహరించారు. టాస్ సమయంలో కూడా పాక్ ప్లేయర్లతో కరచాలనం చేయొద్దన్న భారత క్రీడాకారుల నిర్ణయాన్ని మ్యాచ్ రెఫరీ ఆండీ పైక్రాఫ్ట్ పాక్ జట్టుకు చేరవేశారు. దీంతో, పాక్ కెప్టెన్ మ్యాచ్ సమయంలో భారత జట్టు కెప్టెన్‌కు దూరంగా ఉన్నాడు. ఈ ఉదంతంపై అభ్యంతరం వ్యక్తం చేసిన పీసీబీ.. మ్యాచ్ రెఫరీని తొలగించాలని డిమాండ్ చేసింది. అయితే, ఐసీసీ మాత్రం ఈ డిమాండ్స్‌ను తొసిపుచ్చింది. ఇక పైక్రాఫ్ట్ వీడియోను అనుమతి లేకుండా విడుదల చేయడంపై ఐసీసీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది.

# ఈపీఎఫ్ఓ సభ్యుల కోసం స్మార్ట్ విధానం ఒకే లాగిన్‌తో అనేక సేవలు




ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ సభ్యులకు గుడ్ న్యూస్. ఇప్పుడు మీరు ఒకే లాగిన్‌తో అన్ని ముఖ్యమైన సర్వీసులను యాక్సెస్ చేయవచ్చు. అవును ఇకపై రెండు లాగిన్‌లతో ఇబ్బంది పడాల్సిన అవసరం లేదు. ఈ కొత్త రిఫార్మ్ గురించి కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్సుఖ్ మాండవియా ప్రకటించారు. ఈ చేంజ్‌తో సభ్యుల ఫిర్యాదులు తగ్గడమే కాకుండా, పారదర్శకత, సంతృప్తి కూడా పెరుగుతుందన్నారు.ఒక క్లిక్‌లో అన్నీగతంలో సర్వీసుల కోసం రెండు వేర్వేరు లాగిన్‌లు (మెంబర్ పోర్టల్, పాస్‌బుక్ పోర్టల్) ఉపయోగించాల్సి వచ్చేది. ఇది కొంతమందికి పాస్‌వర్డ్ సమస్యలను తెచ్చేది. కానీ, ఇప్పుడు 3.0 రిఫార్మ్‌లో భాగంగా పాస్‌బుక్ లైట్ అనే కొత్త ఫీచర్‌ను లాంచ్ చేశారు. దీంతో మీరు మెంబర్ పోర్టల్‌లోనే మీ కంట్రిబ్యూషన్స్, విత్‌డ్రాయల్స్, ప్రస్తుత బ్యాలెన్స్ వంటి వివరాలను సులభంగా చూసుకోవచ్చు.సింపుల్ వివరాలుఈ పాస్‌బుక్ లైట్ ఫీచర్, స్టాండ్‌లోన్ పాస్‌బుక్ పోర్టల్‌పై లోడ్‌ను తగ్గిస్తూ, సర్వీస్ ఎఫిషియన్సీని పెంచుతుంది. మీకు డీటెయిల్డ్ పాస్‌బుక్ లేదా గ్రాఫికల్ డిస్‌ప్లే కావాలంటే, పాత పాస్‌బుక్ పోర్టల్‌ను ఉపయోగించవచ్చు. అంటే, సింపుల్ వివరాల కోసం పాస్‌బుక్ లైట్, డీటెయిల్డ్ రికార్డ్ కోసం పాస్‌బుక్ పోర్టల్ రెండూ మీకు అందుబాటులో ఉంటాయి. ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్‌జాబ్ మారినప్పుడు పీఎఫ్ అకౌంట్ ట్రాన్స్‌ఫర్ చేయడం కూడా గతంలో కొంత కష్టంగా ఉండేది. ఫార్మ్ 13 ద్వారా అకౌంట్ ట్రాన్స్‌ఫర్ అయినప్పుడు, అనెక్సర్ అనే ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్‌ను ఆఫీసుల మధ్య షేర్ చేసేవారు. సభ్యులు దీన్ని చూడాలంటే ప్రత్యేకంగా రిక్వెస్ట్ చేయాల్సి వచ్చేది. కానీ, ఇప్పుడు మెంబర్ పోర్టల్‌లోనే అనెక్సర్ రూపంలో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.ఈ రిఫార్మ్‌తో, మీ అకౌంట్ బ్యాలెన్స్, సర్వీస్ రికార్డ్ అప్‌డేట్‌లను ట్రాక్ చేయడం సులభం. అంతేకాదు, ఈ డిజిటల్ రికార్డ్ పెన్షన్ బెనిఫిట్స్ క్యాల్కులేషన్‌కు కూడా ఉపయోగపడుతుంది. అంటే మీ అకౌంట్ గురించి మీకు పూర్తి క్లారిటీ ఉంటుంది.క్లెయిమ్ సెటిల్‌మెంట్స్ ఇప్పుడు 3.0 రిఫార్మ్‌లో మరో కీలక మార్పు ఏంటంటే, క్లెయిమ్ సెటిల్‌మెంట్ ప్రాసెస్‌ను సులభతరం చేయడం. గతంలో %ళాఖీ% సర్వీసులు ట్రాన్స్‌ఫర్స్, సెటిల్‌మెంట్స్, అడ్వాన్స్‌లు, రీఫండ్స్ అన్నీ సీనియర్ ఆఫీసర్ల ఆమోదం కోసం వెయిట్ చేయాల్సి వచ్చేది. ఇది డిలేలకు కారణమయ్యేది. ఇప్పుడు, ఈ బాధ్యతలను అసిస్టెంట్ %ళాఖీ% కమిషనర్లు, లోయర్ ర్యాంక్ ఆఫీసర్లకు డెలిగేట్ చేశారు. దీనివల్ల క్లెయిమ్ ప్రాసెసింగ్ టైమ్ తగ్గడమే కాకుండా, ఫీల్డ్ ఆఫీస్‌లలో ఎక్కువ అకౌంటబిలిటీని తెచ్చింది. దీంతో సభ్యులు ఇప్పుడు తమ సర్వీసులను వేగంగా, పారదర్శకంగా, సంతృప్తిగా పొందవచ్చు.

# విఫలమైన నీరజ్ మెరిసిన సచిన్



జావెలిన్ వీరుడు నీరజ్ చోప్రా ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్‌షిపలో నిరాశపరిచాడు. డిఫెండింగ్ చాంపియన్ హెూదాలో బరిలోకి దిగిన నీరజ్.. టైటిల్ నిలబెట్టుకోవడంలో విఫలమవడమే గాకుండా కనీసం పోడియం ఫినిష్ కూడా చేయలేకపోయాడు. గురువారం జరిగిన పురుషుల జావెలిన్ త్రో ఫైనల్లో నీరజ్ ఒక్కసారి కూడా 85 మీటర్ల మార్క్‌ను అందుకోలేకపోయాడు. మొత్తం 12 మంది పోటీపడ్డ ఫైనల్స్‌లో నీరజ్.. జావెలిన్‌ను 84.03 మీటర్లు మాత్రమే విసిరి ఏకంగా ఎనిమిదో స్థానానికి పరిమితమయ్యాడు. హాట్ ఫేవరెట్‌గా పోటీపడ్డ నీరజ్ మొదటి ప్రయత్నంలో జావెలిన్‌ను 83.65 మీటర్ల దూరం విసిరాడు. రెండో రౌండ్‌లో 84.03 మీటర్లు విసిరిన చోప్రా.. మూడో ప్రయత్నంలో ఫౌల్ చేశాడు. నాలుగో రౌండ్‌లో 82.86 మీటర్లతో సరిపెట్టుకున్న నీరజ్.. ఐదో ప్రయత్నంలో ఫౌల్ చేసి పతక రేసు నుంచి నిష్క్రమించాడు. అయితే నీరజ్ నిరాశపరిచిన చోట.. మరో భారత త్రోయర్ సచిన్ యాదవ్ తన అత్యుత్తమ ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. అంచనాలకు మించి రాణించిన సచిన్.. అత్యుత్తమంగా 86.27 మీటర్లు విసిరి నాలుగో స్థానంతో అందరినీ ఆశ్చర్యపరిచాడు. నీరజ్ కంటే ఎన్నోరెట్లు అద్భుతంగా రాణించిన సచిన్.. కేవలం 40 సెంటీ మీటర్ల తేడాతో కాంస్య పతకం చేజార్చుకున్నాడు. తొలి ప్రయత్నంలోనే అత్యుత్తమ ప్రదర్శన చేసి పతకంపై ఆశలు రేపిన సచిన్.. ఆఖరి స్థానానికి పరిమితమయ్యాడు. మూడో స్థానంలో నిలిచిన అమెరికా త్రోయర్ కుర్టిస్ థాంప్సన్ 86.67 మీటర్లతో కాంస్య పతకం సొంతం చేసుకున్నాడు. ఇక, ట్రినిడాడ్ అండ్ టొబాగోకు చెందిన కిషోర్న్ వాల్కాట్ అందరి కంటే అత్యుత్తమంగా 88.16 మీటర్లు త్రో చేసి స్వర్ణం ఎగరేసుకుపోయాడు. గ్రెనెడా అథ్లెట్ అండర్సన్ పీటర్స్ 87.38 మీటర్ల ప్రదర్శనతో రెండో స్థానంలో నిలిచి రజత పతకం అందుకున్నాడు. ఇటీవల డైమండ్ లీగ్ ఫైనల్స్‌లో విజేతగా నిలిచిన జర్మన్ స్టార్ జులియన్ వెబర్ (86.11 మీ.) ఇక్కడ ఐదో స్థానానికి పడిపోయాడు. ఇక, నీరజ్‌కు పోటీగా భావించిన పాకిస్థాన్ స్టార్, పారిస్ ఒలింపిక్స్ స్వర్ణ పతక విజేత అర్షద్ నదీమ్ కూడా దారుణంగా విఫలమయ్యాడు. ఫైనల్లో పూర్తిగా తేలిపోయిన అర్షద్.. 82.75 మీటర్లు త్రో చేసి ఏకంగా పదో స్థానంలో నిలవడం గమనార్హం.

# ఫోన్‌పే, పేటీఎం, క్రెడ్‌తో అద్దె చెల్లింపులకు గుడ్‌బై ఆర్బీఐ కొత్త రూల్స్




మీరు ఫోన్‌పే, క్రెడ్ లేదా పేటీఎం యాప్‌లతో క్రెడిట్ కార్డ్ ద్వారా అద్దె చెల్లిస్తున్నారా? అయితే, ఇది మీకు షాకింగ్ న్యూస్. ఎందుకంటే ఈ ప్లాట్‌ఫామ్‌లు క్రెడిట్ కార్డ్‌తో అద్దె చెల్లింపులను నిలిపివేశాయి. ఎందుకంటే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తాజాగా తీసుకొచ్చిన కొత్త నిబంధనల వల్ల ఈ నిర్ణయం తీసుకున్నాయి. ఏం జరిగింది?ఆర్బీఐ కొత్తగా పేమెంట్ అగ్రిగేటర్ రూల్స్ జారీ చేసింది. ఈ రూల్స్ ప్రకారం ఫోన్‌పే, క్రెడ్, పేటీఎం వంటి యాప్‌లు తమ ప్లాట్‌ఫామ్‌లలో అద్దె చెల్లింపుల కోసం క్రెడిట్ కార్డ్‌ని ఉపయోగించడానికి ముందు, ఆయా ఓనర్ల వెరిఫై చేయాల్సి ఉంటుంది. అంటే ల్యాండ్‌లార్డ్‌ల %ఖజ% గుర్తింపు వివరాలను సేకరించి, వాటిని వెరిఫై చేయడం. ఇది చాలా ఖర్చుతో కూడుకున్న, క్లిష్టమైన ప్రాసెస్. అందుకే, ఈ యాప్‌లు వెంటనే క్రెడిట్ కార్డ్‌తో అద్దె చెల్లింపులను ఆపేశాయి.నిజంగానే ఈ సర్వీస్ తాత్కాలికంగా నిలిచిపోయింది. కొత్త రూల్స్ వచ్చిన రెండు రోజుల్లోనే ఈ యాప్‌లు సర్వీస్‌ను సస్పెండ్ చేశాయి. అయినా, ఈ రూల్స్ పాటించడానికి ఈ ఏడాది చివరి వరకు టైమ్ ఉన్నా, రెగ్యులేటరీ ప్రెజర్ వల్ల వెంటనే యాక్షన్ తీసుకున్నాయని ఓ నివేదిక తెలిపింది.ఎందుకు ముఖ్యం?ఫోన్‌పే, క్రెడ్, పేటీఎం వంటి యాప్‌లు అద్దె చెల్లింపులకు క్రెడిట్ కార్డ్ ఆప్షన్‌ను ఆఫర్ చేయడంలో ముందుండేవి. ముఖ్యంగా క్రెడ్, ఫోన్‌పేలు ఈ సర్వీస్‌లో టాప్‌లో ఉన్నాయి. క్రెడిట్ కార్డ్‌తో అద్దె చెల్లిస్తే, యూజర్లకు రివార్డ్ పాయింట్స్, క్యాష్‌బ్యాక్ వంటి బెనిఫిట్స్ వచ్చేవి. ఇప్పుడు ఈ సర్వీస్ ఆగిపోవడంతో చాలా మంది యూజర్లు నిరాశ చెందుతున్నారు. అంతేకాదు నోబ్రోకర్, హౌసింగ్ వంటి ఇతర ప్లాట్‌ఫామ్‌లు కూడా త్వరలో ఈ సర్వీస్‌ను నిలిపివేయొచ్చని సమాచారం.ఇప్పుడు ఏం చేయాలి?ఇప్పుడు క్రెడిట్ కార్డ్‌తో అద్దె చెల్లించలేకపోతే, ఇతర ఆప్షన్స్ ఏమైనా ఉన్నాయా అంటే బ్యాంక్ ట్రాన్స్‌ఫర్, , లేదా నేరుగా క్యాష్ ద్వారా చెల్లించే అవకాశం ఉంది. కానీ, ఈ ఆప్షన్స్‌లో క్రెడిట్ కార్డ్‌లాంటి రివార్డ్స్ రావు. కొన్ని యాప్‌లు ఈ రూల్స్‌కి అనుగుణంగా ప్రాసెస్‌ని స్ట్రీమ్‌లైన్ చేసి, మళ్లీ సర్వీస్‌ని స్టార్ట్ చేసుకోవచ్చు. కానీ, అది ఎప్పుడు జరుగుతుందో తెలియదు.ఈ రూల్స్ ఎందుకు వచ్చాయి?ఆర్బీఐ ఈ కొత్త రూల్స్ తెచ్చింది ఎందుకంటే, పేమెంట్ అగ్రిగేటర్స్ ద్వారా జరిగే ట్రాన్సాక్షన్స్‌లో ట్రాన్స్‌పరెన్సీ, సెక్యూరిటీ పెంచడానికి. అద్దె ఓనర్ల చేయడం వల్ల, ఎవరికి పేమెంట్స్ వెళుతున్నాయో స్పష్టత తెలుస్తుంది. ఇది ఫ్రాడ్‌ని తగ్గించడానికి, డబ్బు లావాదేవీలను రెగ్యులేట్ చేయడానికి హెల్ప్ చేస్తుంది. కానీ, ఈ ప్రాసెస్ యాప్‌లకు ఖర్చుతో కూడుకున్నది, టైమ్ తీసుకునే పని. అందుకే, వాళ్లు వెంటనే సర్వీస్‌ని ఆపేశారు. ఈ యాప్స్ ద్వారా రెంట్ పేరుతో అనేక మందికి మనీ ట్రాన్స్ ఫర్ లావాదేవీలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.

# శ్రీలంక క్రికెటర్ ఇంట్లో విషాదం



దుబాయ్: శ్రీలంక క్రికెటర్ దునిత్ వెల్లలగే ఇంట్లో విషాదం నెలకొన్నది. ఆ క్రికెటర్ తండ్రి సురంగ వెల్లలగే కన్నుమూశారు. ఆసియాకప్‌లో ఆఫ్ఘనిస్తాన్‌తో దునిత్ మ్యాచ్ ఆడుతున్న సమయంలో లంక క్రికెటర్ తండ్రి మరణవార్త తెలిసింది. కానీ ఆ విషాద విషయాన్ని వెంటనే క్రికెటర్‌కు చెప్పలేదు. మ్యాచ్ ముగిసిన తర్వాత తండ్రి మరణించిన విషయాన్ని క్రికెటర్ దునిత్‌కు చెప్పారు. ఆఫ్ఘన్‌తో మ్యాచ్ గెలిచిన తర్వాత కోచ్ సనత్ జయసూర్య..తండ్రి మరణవార్తకు చెందిన విషయాన్ని దునిత్‌కు జయసూర్య చెబుతున్న వీడియో మ్యాచ్ బ్రేక్ సమయంలో దునిత్ తండ్రి మరణించినట్లు భావిస్తున్నారు. అయితే ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘనిస్తాన్ ఓ దశలో పెద్దగా స్కోర్ చేయలేదు. దునిత్ బౌలింగ్‌లో ఏకంగా అయిదు సిక్సర్లు బాదేశాడు. మ్యాచ్ ముగిసిన తర్వాత తండ్రి మరణవార్త గురించి దునిత్‌కు లంక కోచ్ చెప్పారు. ఇన్నింగ్స్ బ్రేక్ సమయంలో దునిత్ తండ్రి చనిపోయినట్లు ఓ రిపోర్టర్ నబీకి చెప్పాడు. ఆ విషాదం పట్ల నబీ పశ్చాతాపాన్ని వ్యక్తం చేశాడు. దునిత్ కుటుంబ క్షేమాన్ని కోరుతూ ట్వీట్ చేశాడు నబీ.

# ట్రెండ్ సెట్ చేసిన ఇది క్రేజీ ఐడియా సురూ




లిరికల్ సాంగ్స్ అందరూ రిలీజ్ చేస్తున్నారు.. అందులో కొత్తేం లేదు.. కానీ అందులోనూ కొత్తగా ఏదో ట్రై చేసినపుడే కదా కిక్ వచ్చేది. ఓజి టీం చేస్తున్నదిదే ఇప్పుడు. ఫైర్ స్ట్రామ్ లిరికల్ నుంచి సుజీత్ ఫాలో అవుతున్న రూట్ అదే. తాజాగా గన్స్ అండ్ రోజెస్‌తో ఆ వాడకం పీక్స్‌కు చేరిపోయింది. మరి ఓజి కోసం సుజీత్ ఫాలో అవుతున్న ఆ రూట్ ఏంటి..?దేవీ, అనిరుధ్‌తో పోలిస్తే రేసులో ఈ మధ్య కాస్త వెనకబడ్డట్లు కనిపించిన తమన్.. %వా+%తో లెక్కలన్నీ సరి చేస్తున్నారు. ఒక్కోపాట విడుదలవుతుంటే.. సోషల్ మీడియా షేక్ అయిపోతుంది. దేవీ, అనిరుధ్‌తో పోలిస్తే రేసులో ఈ మధ్య కాస్త వెనకబడ్డట్లు కనిపించిన తమన్.. %వా+%తో లెక్కలన్నీ సరి చేస్తున్నారు. ఒక్కోపాట విడుదలవుతుంటే.. సోషల్ మీడియా షేక్ అయిపోతుంది.తాజాగా విడుదలైన గన్స్ అండ్ రోజెస్ కూడా ట్రెండింగ్‌లోనే ఉంది.. పైగా హంగ్రీ చీతా సాంగ్‌కు ఫుల్ వర్షన్ కావడంతో పండగ చేసుకుంటున్నారు అభిమానులు.ఓజి లిరికల్ సాంగ్స్ కోసం కొత్త ట్రెండ్ సెట్ చేసారు సుజీత్.

తాజాగా విడుదలైన గన్స్ అండ్ రోజెస్ కూడా ట్రెండింగ్‌లోనే ఉంది.. పైగా హంగ్రీ చీతా సాంగ్‌కు ఫుల్ వర్షన్ కావడంతో పండగ చేసుకుంటున్నారు అభిమానులు.ఓజి లిరికల్ సాంగ్స్ కోసం కొత్త ట్రెండ్ సెట్ చేసారు సుజీత్.మామూలుగా అయితే లిరికల్ సాంగ్స్ అంటే సగం లిరిక్స్.. అక్కడక్కడా మేకింగ్ షాట్స్.. మధ్యలో హీరో హీరోయిన్ విజువల్స్‌తో ఉంటాయి. కానీ ఓజి పాటలన్నీ యానిమేషన్‌లోనే ఉన్నాయి. మామూలుగా అయితే లిరికల్ సాంగ్స్ అంటే సగం లిరిక్స్.. అక్కడక్కడా మేకింగ్ షాట్స్.. మధ్యలో హీరో హీరోయిన్ విజువల్స్‌తో ఉంటాయి. కానీ ఓజి పాటలన్నీ యానిమేషన్‌లోనే ఉన్నాయి.మెలోడీగా వచ్చిన సువ్వి సువ్వి సాంగ్ పక్కనబెడితే.. ఫైర్ స్ట్రామ్, ఓమి.. లేటెస్ట్‌గా హంగ్రీ చీతా అన్నింట్లోనూ బొమ్మలే ఉన్నాయి.లిరికల్ సాంగ్స్‌లో ఇదో కొత్త ట్రెండ్. మిగిలిన దర్శకులతో పోలిస్తే ఓజి ప్రమోషన్స్ ముందు నుంచి కాస్త వెరైటీగానే ప్లాన్ చేస్తున్నారు సుజీత్. మెలోడీగా వచ్చిన సువ్వి సువ్వి సాంగ్ పక్కనబెడితే.. ఫైర్ స్ట్రామ్, ఓమి.. లేటెస్ట్‌గా హంగ్రీ చీతా అన్నింట్లోనూ బొమ్మలే ఉన్నాయి.లిరికల్ సాంగ్స్‌లో ఇదో కొత్త ట్రెండ్. మిగిలిన దర్శకులతో పోలిస్తే ఓజి ప్రమోషన్స్ ముందు నుంచి కాస్త వెరైటీగానే ప్లాన్ చేస్తున్నారు సుజీత్.అందులో భాగంగానే లిరికల్ సాంగ్స్‌లో ఈ యానిమేషన్ ట్రెండ్. సెప్టెంబర్ 25న ఆకాశమే హద్దుగా విడుదల కానుంది ఓజి. సెప్టెంబర్ 18న ట్రైలర్.. 21న ప్రీ రిలీజ్ వేడుక ప్లాన్ చేస్తున్నారు.అందులో భాగంగానే లిరికల్ సాంగ్స్‌లో ఈ యానిమేషన్ ట్రెండ్. సెప్టెంబర్ 25న ఆకాశమే హద్దుగా విడుదల కానుంది ఓజి. సెప్టెంబర్ 18న ట్రైలర్.. 21న ప్రీ రిలీజ్ వేడుక ప్లాన్ చేస్తున్నారు.

# అల్లు అరవింద్ ఏం చెయ్యడు లాస్ట్‌లో వచ్చి క్రెడిట్ తీసుకుంటాడు


చిన్న సినిమాగా వచ్చి టాలీవుడ్‌లో సూపర్ హిట్ అందుకున్న చిత్రం 'లిటిల్ హార్ట్స్' ఈ చిత్రంపై టాలీవుడ్ ప్రముఖులు ప్రశంసలు కురిపిస్తున్న విషయం తెలిసిందే. యూట్యూబర్ మౌళి తనుజ్, శివానీ నాగారం ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమాకు సాయి మార్తండ్ దర్శకత్వం వహించగా.. ఆదిత్య హాసన్ నిర్మించారు. రాజీవ్ కనకాల, అనితా చౌదరి, సత్య కృష్ణన్ వంటి నటులు కూడా ఇందులో ముఖ్య పాత్రలు పోషించారు. ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం యూత్ ఎంటర్‌టైనర్‌గా వచ్చి సూపర్‌హిట్‌ను అందుకుంది. దీంతో ఈ సినిమా సక్సెస్ మీట్‌ను గురువారం ఏర్పాటు చేశారు మేకర్స్. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విజయ్ దేవరకొండ రాగా.. బండ్ల గణేష్, అల్లు అరవింద్ పత్యేక అతిథులుగా విచ్చేశారు. అయితే ఈ వేడుకలో బండ్ల గణేష్ మాట్లాడు తూ.. అల్లు అరవింద్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.లిటిల్ హార్ట్స్ సినిమాను ప్రమోట్ చేసి ఇంత పెద్ద హిట్ చేసింది బన్నీ వాసు, వంశీ



నందిపాటి అయిన క్రెడిట్ మొత్తం అరవింద్‌కే పోతుంది. వాళ్లు ఎంత కష్టపడిని చివరికి ఇది అరవింద్ సినిమా అంటున్నారు. దాంతో క్రెడిట్ అల్లు అరవింద్‌కే వస్తుంది అంటూ ఆటపట్టించాడు బండ్ల గణేష్. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.

# ప్రభాస్ అంటే ఆ మాత్రం పక్కా ప్లానింగ్ ఉండాలి

ప్రభాస్ ఇప్పుడున్న బిజీకి ఆయనతో సినిమాలకు కమిటైన దర్శకులకు డేట్స్ ఎప్పుడు ఇస్తారో.. ఒప్పుకున్న ప్రాజెక్ట్స్ ఎప్పటికి పూర్తవుతాయో ఎవ్వరికీ క్లారిటీ లేదు. ఒకేసారి మూడు నాలుగు సినిమాలు ఓకే చేయడంతో.. ఎవరి టోకన్ నెంబర్ ఎప్పుడొస్తుందా అని చూస్తున్నారు.ప్రస్తుతం రాజా సాబ్, ఫౌజీ సినిమాలు పూర్తయ్యాక.. స్పిరిట్ సెట్స్‌పైకి రానుంది.ప్రభాస్‌తో సినిమా అంటే ఎలాగూ ఆలస్యమవుతుందని తెలుసు.. అందుకే ఆయన వచ్చే లోపే ప్రీ ప్రొడక్షన్ అంతా పూర్తి చేస్తున్నారు దర్శకులు. ప్రస్తుతం రాజా సాబ్, ఫౌజీ సినిమాలు పూర్తయ్యాక.. స్పిరిట్ సెట్స్‌పైకి రానుంది.ప్రభాస్‌తో సినిమా అంటే ఎలాగూ ఆలస్యమవుతుందని తెలుసు.. అందుకే ఆయన వచ్చే లోపే ప్రీ ప్రొడక్షన్ అంతా పూర్తి చేస్తున్నారు దర్శకులు.సందీప్ రెడ్డి వంగా ఇదే చేస్తున్నారు. షూట్ మొదలవ్వక ముందే 70 శాతం రీ రికార్డింగ్ పూర్తి చేయడంతో పాటు.. బౌండెడ్ స్క్రిప్ట్ రెడీ చేసారు. ప్రభాస్ వచ్చిన వెంటనే.. సూపర్ ఫాస్టుగా షూట్ చేయడమే తరువాయి.సందీప్ రెడ్డి వంగా ఇదే చేస్తున్నారు. షూట్ మొదలవ్వక ముందే 70 శాతం రీ రికార్డింగ్ పూర్తి చేయడంతో పాటు.. బౌండెడ్ స్క్రిప్ట్ రెడీ చేసారు. ప్రభాస్ వచ్చిన వెంటనే.. సూపర్ ఫాస్టుగా షూట్ చేయడమే తరువాయి.సందీప్ రెడ్డి వంగా దారిలోనే ప్రశాంత్ వర్మ కూడా వెళ్తున్నారిప్పుడు. ఈ ఇద్దరి కాంబినేషన్‌లో హోంబలే ఫిల్మ్స్ ఓ సినిమా ప్లాన్ చేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ కోసం అన్నీ ముందే రెడీ చేసుకుంటున్నారు ప్రశాంత్. కొన్ని రోజులుగా ఈయన ఖాళీగానే ఉన్నారు.. ఈ గ్యాప్‌లోనే ప్రభాస్ సినిమాకు సంబంధించిన ప్రీ విజువలైజేషన్ వర్క్ పూర్తి చేశారు.సందీప్ రెడ్డి వంగా



దారిలోనే ప్రశాంత్ వర్మ కూడా వెళ్తున్నారిప్పుడు. ఈ ఇద్దరి కాంబినేషన్‌లో హోంబలే ఫిల్మ్స్ ఓ సినిమా ప్లాన్ చేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ కోసం అన్నీ ముందే రెడీ చేసుకుంటున్నారు ప్రశాంత్. కొన్ని రోజులుగా ఈయన ఖాళీగానే ఉన్నారు.. ఈ గ్యాప్‌లోనే ప్రభాస్ సినిమాకు సంబంధించిన ప్రీ విజువలైజేషన్ వర్క్ పూర్తి చేశారు.సినిమాలో వచ్చే ప్రతీ షాట్ డిజైన్ చేసారు ప్రశాంత్ వర్మ. ప్రీ ప్రొడక్షన్ 100 శాతం పూర్తి కావడంతో.. ప్రభాస్ ఎప్పుడు డేట్స్ ఇచ్చినా మూన్నెళ్లలోపే షూట్ పూర్తి చేయాలనేది ప్రశాంత్ వర్మ ప్లాన్. కానీ స్పిరిట్ తర్వాత కల్కి 2, సలార్ 2 ఉన్నాయి. ఇవన్నీ అయ్యాకే ప్రశాంత్ సినిమాకు ప్రభాస్ డేట్స్ ఇస్తారా లేదంటే ముందే సెట్స్‌పైకి తీసుకొస్తారా అనేది చూడాలి. సినిమాలో వచ్చే ప్రతీ షాట్ డిజైన్ చేసారు ప్రశాంత్ వర్మ. ప్రీ ప్రొడక్షన్ 100 శాతం పూర్తి కావడంతో.. ప్రభాస్ ఎప్పుడు డేట్స్ ఇచ్చినా మూన్నెళ్లలోపే షూట్ పూర్తి చేయాలనేది ప్రశాంత్ వర్మ ప్లాన్. కానీ స్పిరిట్ తర్వాత కల్కి 2, సలార్ 2 ఉన్నాయి. ఇవన్నీ అయ్యాకే ప్రశాంత్ సినిమాకు ప్రభాస్ డేట్స్ ఇస్తారా లేదంటే ముందే సెట్స్‌పైకి తీసుకొస్తారా అనేది చూడాలి.

# చేసింది ఒకే ఒక్క సినిమా.. అందాలతో గత్తరలేపింది



సినిమా ఇండస్ట్రీలో కొత్త హీరోయిన్స్ కు కొదవే లేదు.. సినిమా సినిమాకు ఓ కొత్త అందం ప్రేక్షకులను పలకరిస్తూనే ఉంది. ఇప్పటికే ఇతర బాషలనుంచి చాలా మంది హీరోయిన్స్ మనదగ్గర సినిమాలు చేసి క్రేజ్ తెచ్చుకుంటున్నారు. అలాగే కొత్త భామలు కూడా బాగానే అవకాశాలు అందుకుంటున్నారు. ఇక ఇప్పుడు ఎక్కడ విన్నా ఓ ముద్దుగుమ్మ పేరు వినిపిస్తుంది. ఎక్కడ చూసిన ఆమె ఫొటోలే కనిపిస్తున్నాయి. మొదటి సినిమా రిలీజ్ కూడా కాలేదు.. కానీ ఆమె ఫాలోయింగ్ , క్రేజ్ చూస్తుంటే మెంటలెక్కాల్సిందే.. అందంతో కుర్రకారును కట్టిపడేస్తుంది ఆమె.. అంతే కాదు అవకాశాలు వస్తే ఎలాంటి పాత్ర అయిన రెడీ అంటుంది.. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.?ఈ స్టార్ హీరో అమ్రీష్ పురి మనవడా..! బ్యాక్ టు బ్యాక్ హిట్స్ కొడుతున్నాడుగాఅందం అభినయం ఉన్న భామలు ఈ మధ్యకాలంలో అంతగా అవకాశాలు అందుకోలేకపోతున్నారు. కానీ ఈ చిన్నది మాత్రం తన అందంతోనే స్టార్ హీరోయిన్స్ రేంజ్‌లో క్రేజ్ తెచ్చుకుంది. ఇంకా మొదటి సినిమా రిలీజ్ కూడా కాలేదు అప్పుడే ఎలాంటి పాత్రైనా సరే రెడీ అంటుంది. ఇంతకూ ఆమె ఎవరో కాదు రామ్ గోపాల్ వర్మ వదిలిన బాణం ఆరాధ్యదేవి. ఈ అమ్మడి అసలు పేరు శ్రీలక్ష్మీ సతీష్. 23 ఏళ్ల ఈ అందాల భామ ఇప్పుడు హీరోయిన్ గా మారి సినిమాలు చేస్తోంది. సంచలన దర్శకుడు రామ్ గోపాల్ వర్మ ఈ అమ్మడిని సోషల్ మీడియాలో వెతికి మరీ పట్టుకున్నాడు. సోషల్ మీడియాలో రీల్స్ చేసే ఈ అమ్మడి అందాన్ని చూసి ఫిదా అయిన వర్మ ఆమెను హీరోయిన్‌గా పెట్టి సినిమా చేయాలని ఫిక్స్ అయ్యాడు.హీరోయిన్‌కు నరకం చూపించిన దర్శకుడు.. ఏకంగా 7సార్లు అబార్షన్‌ఫస్ట్ నైట్‌ను వీడియో తీసుకున్న భర్త.. కట్ చేస్తే ట్విస్ట్.. అప్పుడే అసలు సినిమా మొదలు.. ఎక్కడ చూడొచ్చంటేఅనుకున్నట్టుగానే ఆమెను హీరోయిన్ గా పేటి శారీ అనే సినిమాను అనౌన్స్ చేశాడు. ఇక ఈ సినిమాలో ఆరాధ్య దేవి అందాలను ఓ రేంజ్ లో చూపించనున్నాడు వర్మ.. ఇప్పటికే విడుదలైన పోస్టర్స్.. సాంగ్స్ లో ఆరాధ్య దేవి తన అందాలతో రెచ్చిపోయింది. ఈ సినిమా త్వరలోనే విడుదల కానుంది. ఇదిలా ఉంటే ఇన్ స్టాలో రీల్స్ చేసే సమయంలో చీర కట్టులో పద్దతిగా కనిపించిన ఆరాధ్య.. ఇప్పుడు ఈ రేంజ్‌లో రెచ్చిపోయి అందాలు ఆరబోస్తుంటే నెటిజన్స్ షాక్ అవుతున్నారు. తాజాగా ఆరాధ్య మాట్లాడుతూ.. అవకాశం వస్తే ఎలాంటి పాత్ర అయినా చేయడానికి రెడీ అంటుంది. గ్లామర్ పాత్రలు చేయకూడదని నిర్ణయించుకున్నానని, అయితే ఇప్పుడు తన అభిప్రాయాలు మారిపోయాయని తెలిపింది. గ్లామర్ అనేది చాలా పర్సనల్. నాకు అది వృత్తిలో భాగం. గ్లామరస్‌గా ఉన్నా, లేకపోయినా ఎలాంటి పాత్రకైనా నేను సిద్ధమే అని చెప్పుకొచ్చింది ఆరాధ్య.. ఈ కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి.

# ఇండస్ట్రీని షేక్ చేసిన సినిమా .ఓటీటీకి వచ్చేస్తుంది

కొన్ని సినిమాలు ఎప్పుడెప్పుడు ఓటీటీకి వస్తాయా అని ప్రేక్షకులు ఎంతగానో ఎదురు చూస్తూ ఉంటారు. అంటే థియేటర్ లో చూడలేక అని కాదు.. అలాంటి సినిమాలు ఎన్నిసార్లు చూసిన తనివితీరదు కాబట్టి. అలా ఎన్నిసార్లు చూసిన తనివితీరని సినిమాల్లో మహావతార్ నరసింహా ఒకటి. యానిమేషన్ సినిమాగా తెరకెక్కినా కూడా రికార్డ్ కలక్షన్స్ కురిపించి ఇండస్ట్రీనిషేక్ చేసింది. కన్నడ దర్శకుడు అశ్విన్ కుమార్ దర్శకత్వం వహించిన ఈ సినిమాను హోంబాలే ఫిల్మ్స్ ప్రతిష్టాత్మకంగా నిర్మించింది.మహావతార్ నరసింహా జూలై 25 న రిలీజ్ అయ్యి భారీ విజయాన్ని అందుకుంది. కేవలం కన్నడ లోనే కాకుండా అన్ని భాషల్లో విజయకేతనం ఎగరవేసింది. కేవలం రూ. 40 కోట్ల బడ్జెట్ తో తెరకెక్కిన ఈ చిత్రం దాదాపు రూ. 340 కోట్లు వసూళ్లు చేసి షాక్ ఇచ్చింది. తెలుగు, తమిళ్ భాషల్లో రిలీజ్ అయిన స్టార్




హీరోల సినిమాలను కూడా దాటి నరసింహా రికార్డులు సృష్టించింది. అతి తక్కువ సమయంలోనే అత్యధిక కలక్షన్స్ రాబట్టిన సినిమాగా ఒక రికార్డ్ సృష్టిస్తే.. 50 రోజులు విజయవంతంగా థియేటర్ లో రన్ అయ్యి రూ. 340 కోట్లు సాధించి ఇంకో రికార్డ్ సృష్టించింది.ఇక దాదాపు రెండు నెలల తరువాత ఈ యానిమేషన్ సినిమా ఓటీటీ బాట పట్టింది. మహావతార్ నరసింహా ఓటీటీ హక్కులను నెట్ ఫ్లిక్స్ కొనుగోలు చేసింది. ఇక ఈ సినిమాను సెప్టెంబర్ 19 నుంచి అన్ని భాషల్లో స్ట్రీమింగ్ కానుందని నెట్ ఫ్లిక్స్ అధికారికంగా తెలిపింది. ఇక ఈ విషయం తెలియడం సినిమా చూడనివారే కాదు చూసిన వారు కూడా దానికోసమే వెయిటింగ్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఇక మహావతార్ నరసింహా కథ అందరికీ తెల్సిందే. రాక్షస రాజు హిరణ్య కశిపుడు పుట్టుక.. చావు. అతడి కుమారుడు ప్రహ్లాదుడు భక్తి అన్ని ఇందులో చూపించారు. ఇది కేవలం పిల్లల కోసమే కాదు. పెద్దలు కూడా ఈ సినిమాను ఎంతో ఆసక్తిగా చూడడం విశేషం.

# ఆమె జస్ట్ మిస్ బిగ్ బాస్ హౌస్ నుంచి ఈవారం అతను అవుట్

ఆమె జస్ట్ మిస్.. బిగ్ బాస్ హౌస్ నుంచి ఈవారం అతను అవుట్బిగ్ బాస్ హౌస్ లో రెండో వారం నామినేషన్స్ కాస్త గట్టిగానే జరిగాయి. ఈవారం హౌస్ లో మర్యాద మనీష్, హరిత హరీష్, ప్రియా శెట్టి, డిమాన్ పవన్, భరణి కుమార్, ఫ్లోరా సైని నామినేషన్స్ లో ఉన్నారు. గత వారం ఊహించని విధంగా శ్రష్టి వర్మ బిగ్ బాస్ నుంచి ఎలిమినేట్ అయ్యింది. ఇక ఈ వారం హౌస్ నుంచి బయటకు ఎవరు వస్తారా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే నామినేషన్స్ సమయంలో హౌస్ మేట్స్ మధ్య ఓ రేంజ్ లో గొడవలు జరిగాయి. ముఖ్యంగా హరిత హరీష్ కు హౌస్ మేట్స్ కు మధ్య గట్టిగానే వాదన జరిగింది. దమ్ము శ్రీజ, తనూజ, రీతూ చౌదరి హరీష్ పై గట్టిగానే గొడవేసుకున్నారు..ఈ స్టార్ హీరో అమ్రీష్ పురి మనవడా..! బ్యాక్ టు బ్యాక్ హిట్స్ కొడుతున్నాడుగాఇదిలా ఉంటే ఈ వారం ఎవరు బయటకు వెళ్తారు అన్నది మాత్రం ఆసక్తిగా మారింది. డిమాన్ పవన్ రెండో వారం కెప్టెన్ అయ్యాడు. కాబట్టి అతను ఎలిమినేట్ అయ్యే అవకాశాలు చాలా తక్కువే ఉన్నాయి. ఇక హౌస్ లో ప్రేక్షకులు ఎక్కువగా ఎవరికీ సపోర్ట్ చేస్తున్నారు అంటే అది సుమన్ శెట్టి అనే చెప్పాలి. సుమన్ శెట్టి హౌస్ లో తనపని తాను చేసుకుంటూ పోతున్నా.. టాస్క్ ల సమయంలో సాయశక్తుల ప్రయతిస్తున్నాడు.



నిన్న జరిగిన కెప్టెన్సీ టాస్క్ లోనూ సుమన్ శెట్టి గట్టిగానే పోటీ పడ్డాడు. ఓటింగ్ లోనే సుమన్ శెట్టి ముందంజలో ఉన్నాడు.ఫస్ట్ నైట్‌ను వీడియో తీసుకున్న భర్త.. కట్ చేస్తే ట్విస్ట్.. అప్పుడే అసలు సినిమా మొదలు.. ఎక్కడ చూడొచ్చంటేఆతర్వాత భరణి కూడా హౌస్ లో జన్యున్ గా అనిపిస్తున్నాడు. టాస్క్ ల్లోనూ బాగా పర్ఫామ్ చేస్తున్నాడు. ప్రేక్షకుల మద్దతు కూడా గట్టిగానే ఉంది.. హరిత హరీష్, ఫ్లోరా షైనీకి పర్లేదు.. ఈ ఇద్దరికీ కూడా మంచి ఓట్లు పడుతున్నాయి. ఇక మిగిలింది ప్రియా శెట్టి, మర్యాద మనీష్.. ఈ ఇద్దరూ డేంజర్ జోన్ లో ఉన్నారు. ప్రియా శెట్టికి తక్కువ ఓట్లు పడుతున్నాయి. నేటితో ఓటింగ్ ముగుస్తుంది. కాబట్టి ఈ ఇద్దరిలో ఒకరు ఈ వారం హౌస్ నుంచి బయటకు వచ్చే ఛాన్స్ కనిపిస్తుంది. కాగా మనీష్ కంటే ప్రియకు కొన్ని ఓట్లు ఎక్కువ పడుతున్నాయి. దాంతో ఆమె ఈవారం సేఫ్ అయ్యేలా కనిపిస్తుంది. కాగా మనీష్ హౌస్ నుంచి అవుట్ అయ్యేలా కనిపిస్తున్నాడు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794